

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



అన్న క్యాంటీన్లతో ఆకలికి అడ్డుకట్ట: లోకేష్

4

## పోల'వరం కోసమే..!



ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం రాత్రి కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై కేంద్ర మంత్రితో చర్చించారు. సీఎంతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలువురు ఎంపీలు సమావేశంలో పాల్గొన్నారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఆ తర్వాత కేంద్ర హోం, ఆర్థికశాఖ మంత్రులతో విడివిడిగా సమావేశమవుతారు. కేంద్ర బడ్జెట్ తర్వాత తొలిసారి ప్రధానితో భేటీ అవుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# స్వర్ణాంధ్రప్రదేశ్.. విజన్ 2047పై.. టాస్క్‌ఫోర్స్

## చైర్మన్‌గా సీఎం చంద్రబాబు, కో చైర్మన్‌గా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్



చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్

- చంద్రబాబుతో చంద్రశేఖరన్ భేటీ. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ
- సీఐఐ ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి సమావేశం
- అమరావతిలో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం
- ఇంటర్నేషనల్ లా స్కూలు ఏర్పాటుపై బార్ కౌన్సిల్ ప్రతినిధులతో చర్చ

స్వర్ణాంధ్రప్రదేశ్ -విజన్ 2047 రూపకల్పనపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు కానుంది. టాస్క్‌ఫోర్స్‌లో దేశంలో పేరున్న పారిశ్రామికవేత్తలు, బిజినెస్ సెక్టార్ ప్రముఖులు, ఆయా రంగాల్లో నిపుణులు ఉంటారు. టాస్క్‌ఫోర్స్‌కు ముఖ్యమంత్రి చైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామిక, వ్యాపార సంస్థ అయిన టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. శుక్రవారం సచివాలయంలో టాటా చైర్మన్‌తో భేటీ సందర్భంగా ఈ అంశంపై చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.



సీఎంతో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ

2



చంద్రబాబుతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం

## పొలిటికల్ పెన్‌కౌంటర్



అధికారపు దౌర్జన్యంతో అగ్రి గోల్డ్ భూములను దిగమింగిన జోగి రమేష్. రాజకీయ విలువలపై మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే. పైగా రెడ్డుబుక్కు ఎందుకు? అందులో ఏముందో ఏమీ తెలీకుండానే పిచ్చి వ్యాఖ్యలు చేసి జోగి రాజకీయ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. రాజకీయ భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకుండటంతో.. జోగిలో బెదురు కనిపిస్తోంది.

తమ నలుపులు ఎరుగరుగా
వైసీపీ.. గురివిందలు!
రాజకీయ విలువలపై
జోగి చిలక పలుకులు!?

మట్టిబుర్రకేమితెలుసు
రెడ్డుబుక్కు డెఫినిషను!
అర్థరహిత మాటలతో...
అజ్ఞానపు కన్ఫెషను!!

జలగన్నల మెప్పుకొరకు
తొడగొట్టెను ఆ నాడు!?
రాజకీయ నిరసనంటు
తోకముడిచె.. ఈ నాడు!!

అధికారం శాశ్వతమని
విర్రవీగె మీరె కదా..!
మునిగినాక మొదలాయెను
జోగి ఇంట కొత్త కథ!?

-మహాదేవ



## పెట్టుబడులే లక్ష్యంగా..

- చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటీ
- ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్‌పై చర్చ
- ఎయిర్ పోర్టు వరకూ వెళ్లి వీడ్కోలు పలికిన వైనం

6

## తప్పుచేసినోళ్లకే.. రెడ్‌బుక్ వణుకు!

- తప్పు చేయకపోతే వైసీపీ నేతలకు భయమెందుకు?
- విదేశాలకు పారిపోవాలని యత్నించడం ఎందుకు?
- కొందరు నేతలు ఎక్కడ దాక్కున్నారో కూడా తెలవదు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ

7



## కళంకితులకు కాపుకాస్తారా?

- వైసీపీకి ఊడిగం చేసినందుకు ప్రతి సహకారమా?
- ఆనాటి పన్నాగాలు బయటపడతాయని భయమా?
- రోత రాతలతో సర్కారుపై బురదజల్లే ప్రయత్నాలేంటి?
- నైతిక పతనంలో రికార్డులు సాధించింది జగన్ పార్టీయే
- కపట కథనాలతో వాస్తవాలను మభ్యపెట్టలేరు..!

3

జ్యుడీషియల్ కస్టడీలోవున్న లోక్‌సభ ఎంపీ రఘురామకృష్ణంరాజును టార్చర్‌చేసి చట్టాన్ని, అధికారాన్ని దుర్వినియోగం చేసిన ఐపీఎస్‌లను వీఆర్‌లో పెట్టడం నేరమైనట్టు జగన్ విషపత్రిక సాక్షి కథనాలు అల్లడం సిగ్గుచేటు. కళంకితులను క్రమశిక్షణలో పెట్టకుండా.. నెత్తిన పెట్టుకుంటారా? గ్రూప్ వన్ పరీక్షల కుంభకోణంలో మెరిట్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ఐపీఎస్‌లను ఏంచేయాలి?



## జగన్‌కు మడుగులొత్తిన అధికారులు మంచోళ్లా?

9

కళంకితులపై సొంత మీడియాలో సిగ్గులేని రాతలు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం

చైతన్యరథం

# స్వర్ణాంధ్రప్రదేశ్ - విజన్ 2047పై

# పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో టాస్క్ ఫోర్స్




ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్

- చైర్మన్‌గా సీఎం చంద్రబాబు, కో చైర్మన్‌గా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్
- చంద్రబాబుతో చంద్రశేఖరన్ భేటీ, రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ
- సీఐఐ ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి సమావేశం
- అమరావతిలో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం
- రాజధానిలో ఇంటర్నేషన్ లా స్కూలు ఏర్పాటుపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో చర్చ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకు, వేగవంతమైన పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థల ఏర్పాటుకు చంద్రబాబు చర్చలు జరిపారు. ఇందులో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ - విజన్ 2047 రూపకల్పనపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో దేశంలో పేరున్న పారిశ్రామికవేత్తలు, బిజినెస్ సెక్టార్ ప్రముఖులు, ఆయా రంగాల్లో నిపుణులు ఉండనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్ కు ముఖ్యమంత్రి చైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామిక, వ్యాపార సంస్థ అయిన టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. శుక్రవారం సచివాలయంలో టాటా చైర్మన్‌తో భేటీ సందర్భంగా ఈ అంశంపై చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై చర్చించారు. ప్రత్యేకమైన విజన్ ద్వారా 2047 నాటికి ఏపీని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విజన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోంది. దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ పనిచేస్తుంది. ఇక పెట్టుబడులకు స్వర్గధామంగా, అన్ని సదుపాయాలున్న విశాఖ నగరంలో టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని టాటా చైర్మన్ ను సీఎం చంద్రబాబు కోరారు. ఇక టాటా సంస్థల్లో భాగంగా ఉన్న ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ ను ఏపీలో కూడా తన కార్యాకలాపాలు విస్తరించేలా చూడాలని సీఎం కోరారు. ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోన్న సోలార్ పవర్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపైనా టాటా గ్రూప్ చైర్మన్‌తో సీఎం చంద్రబాబు చర్చించారు.

అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం అయింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ అధ్యక్షతన వచ్చిన ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు తాము తెస్తున్న నూతన పారిశ్రామిక విధానంపై సీఐఐ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అమరావతిలో సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ సంస్థ ఏర్పాటుకు సీఐఐ ముందుకు వచ్చింది. అమరావతిలో ఈ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. దీనిలో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది.అనంతరం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సీఎంను కలిశారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా, కౌన్సిల్ సభ్యులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. అమరావతిలో ఇంటర్నేషన్ లా స్కూలు ఏర్పాటుపై సీఎంతో చర్చించారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి అర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. కాగా టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్‌తో సమావేశంపై సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం చంద్రబాబు స్పందించారు. అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం గొప్పగా జరిగిందన్నారు.





ముఖ్యమంత్రితో సమావేశమైన సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, ప్రతినిధి బృందం







ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, సభ్యులు

## తుంగభద్ర డ్యామ్‌లో స్టాప్‌లాగ్ గేట్ అమరిక తొలిదశ పూర్తిపై చంద్రబాబు అభినందనలు

### సమష్టిగా పనిచేసి విజయం సాధించారన్న ముఖ్యమంత్రి

అమరావతి(చైతన్యరథం): తుంగభద్ర డ్యామ్ లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్‌లాగ్ గేట్ అమరిక ప్రక్రియ తొలిదశ విజయవంతం కావడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 6 రోజుల క్రితం ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడంతో అనివార్యంగా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాల్సి వచ్చింది.

డ్యామ్ నుంచి దాదాపు 60 టిఎంసిల నీటిని విడుదల చేస్తే తప్ప స్టాప్‌లాగ్ గేట్ అమర్చడం సాధ్యం కాని పరిస్థితిలో అధికారులు అత్యంత సమర్థవంతంగా పనిచేసి నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలోనే స్టాప్ లాగ్ గేటు అమరిక ప్రక్రియ ప్రారంభించారు. ఏపీకి చెందిన రిటైర్డ్ అధికారి కన్నయ్యనాయుడు నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన గేట్ల డిజైన్లు చేయించి పనులు మొదలు పెట్టారు.

మూడు భాగాలుగా చేపట్టే ఈ ప్రక్రియలో మొదటి భాగాన్ని విజయవంతంగా శుక్రవారం సాయంత్రం పూర్తి చేశారు. గేటు అమరిక విషయంలో కర్నాటక ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని ఏపీ ప్రభుత్వం అందించింది. గేట్ అమరిక పరిణామాలను అనంతపురం జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఉన్నా, నీటి ప్రవాహం ఉన్న సమయంలో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చడాన్ని చంద్రబాబు అభినందించారు. సమష్టి కృషితో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన సిబ్బంది, కార్మికులు, అధికారులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. విపత్తు సమయంలో ముందుకు వచ్చి పనిచేసిన రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుకు సీఎం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పని మొత్తం పూర్తి అయ్యేవరకు సమన్వయంతో పనిచేసి సమస్యను పూర్తిగా అధిగమించాలని రాష్ట్ర అధికారులు, మంత్రులకు సిఎం సూచించారు.

# కళంకితులకు కాపుకాస్తారా?

**వైసీపీకి ఊడిగం చేసినందుకు ప్రతి సహకారమా?**
**ఆనాటి పన్నాగాలు బయటపడతాయని భయమా?**
**రోత రాతలతో సర్కారుపై బురదజల్లే ప్రయత్నాలేంటి?**
**నైతిక పతనంలో రికార్డులు సాధించింది జగన్ పార్టీయే**
**కపటి కథనాలతో వాస్తవాలను మభ్యపెట్టలేరు..!**

అమరావతి (చైతన్య రథం): పాలనా యంత్రాంగానికి ఇరుసులు -అఖిలభారత సర్వీసు అధికారులు. ప్రజాసేవే పరమావధి అన్న అకుంఠిత లక్ష్యాలతో ఎన్నో కఠినపరీక్షలు అధిగమించి అత్యున్నత సర్వీసుకు ఎంపికైనవారి ప్రతిష్ట -సమాజంలో ప్రత్యేకం. అలాంటి గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ బాధ్యతలలో ఉన్న అధికారులు.. దారితప్పి నీతిమాలిన రాజకీయుల ముందు సాగిలబడితే.. కఠినంగా శిక్షించక తప్పదు. జగన్ జమానాలో ఇందుకు భిన్నమైన దృశ్యాలే చూడాల్సి వచ్చింది. నేరమయ రాజకీయాలతో ప్రజాస్వామ్యం మనుగడను ప్రమాదంలో పడేసే తీరులో సాగిన పాలనకు.. అత్యున్నత సర్వీసు అధికారులే పూర్తిగా సహకరించారు. అవినీతిపరులైన అధికారులు, నాయకుల బారినుంచి రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్యాన్ని ఎవరొచ్చినా కాపాడలేరన్న భావన కలిగించారు. చట్టంముందు అందరూ సమానమేనని చెప్పుకోవడం తప్ప -ఆచరణలో ఎక్కడా కనిపించలేదు జగన్ ఏలుబడిలో.

కొత్త ప్రభుత్వ పాలనలో -కళంకితులను క్రమశిక్షణలో పెట్టే చర్యలకు ఉపక్రమిస్తే మాత్రం.. అదేదో మహాపరాధమన్నట్టు నెత్తీనోరూ కొట్టుకుంటూ భ్రష్ట రాజకీయాన్ని ప్రదర్శిస్తోంది వైసీపీ. నిజానికి -జగన్ పాలనలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు పాలకపక్షం అడుగులకు మడుగులొత్తారు. విధానపరమైన అంశాలలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలను న్యాయస్థానాలే తప్పుబట్టినా.. జగన్ సర్కారు పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి మెప్పుకోసం ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చౌకబారుగా వ్యవహరించి తమస్థాయిని తగ్గించుకున్న ఉదంతాలు కోకొల్లలు. ప్రజాసేవలో ఉండాల్సిన అధికారులు పాలకుల సేవలో తరించడంతో -అఖిల భారతస్థాయి అధికారుల ప్రతిష్ట పూర్తిగా మసకబారింది. దుష్ట పాలకుడు జగన్‌ను మెప్పించేందుకు కొందరు అధికారులు హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి జైలు అనుభవించిన ఘట్టాలూ లేకపోలేదు. కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని ఐఏఎస్, ఐపీఎస్‌లపై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ రాకేష్‌కుమార్ చేసిన ఘాటైన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలు మర్చిపోలేరు. అధికార పార్టీ ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగి తప్పులపై తప్పులు చేసి న్యాయస్థానాల్లో అఖిల భారత సర్వీసు అధికారులు చీవాట్లుతిన్న కాలం -జగన్ జమానాలోనే! కీలక వ్యవస్థలోని కళంకితులను గాడినపెట్టే చర్యలకు ఉపక్రమించిన కూటమి సర్కారు మహాపరాధమేదో చేసినట్టు నీలిమీడియా కథనాలు అల్లడం -ఆనాడు ఆయా అధికారులను బానిసలుగా వాడుకున్న కృతజ్ఞతే.

జ్యుడీషియల్ కస్టడీలోవున్న లోక్‌సభ ఎంపీ రఘురామకృష్ణంరాజును టార్చర్‌చేసి చట్టాన్ని, అధికారాన్ని దుర్వినియోగం చేసిన ఐపీఎస్‌లను వీఆర్‌లో పెట్టడం నేరమైనట్టు జగన్ విషపత్రిక సాక్షి కథనాలు అల్లడం సిగ్గుచేటు. కళంకితులను క్రమశిక్షణలో పెట్టకుండా.. నెత్తిన పెట్టుకుంటారా? గ్రూప్ వన్ పరీక్షల కుంభకోణంలో మెరిట్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ఐపీఎస్‌లను ఏంచేయాలి? నిజానికి ఇంతటి భయంకర నేరారోపణలున్న అధికారులను సస్పెండ్ చేయాలి. కానీ చంద్రబాబు ప్రభుత్వం అలా చేయలేదు. సంహారంకంటే సంస్కరించడానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే చంద్రబాబు ప్రభుత్వం -కళంకిత అధికారులను కేవలం విఆర్‌లో మాత్రమే పెట్టింది. మరోసారి తప్పులు చేయకుండా మారడానికి అవకాశమిస్తోంది.

జగన్ జమానాలో దీనికి విరుద్ధం!

ఏసీబీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావును అబద్ధపు అభియోగాలతో జగన్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఉన్నత న్యాయస్థానాల తీర్పును నీరుగార్చి ఆయనను ఐదేళ్ల సస్పెన్షన్‌లోనే ఉంచారు. జగన్ పాలనలో 15మంది ఐఏఎస్, ఐపీఎస్‌లను, 170మందికి పైగా అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, సీఐలను నెలలు, ఏళ్ల తరబడి విఆర్‌లో ఉంచారు. 15వ ర్యాంకులో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డికి డీజీపీ పోస్టు కట్టబెట్టి మూడవస్థానంలో ఉన్న ద్వారకాతిరుమలరావుకు వైసీపీ సర్కారు తీరని అన్యాయం చేసింది. సీనియర్ ఐఏఎస్ ఎల్‌వి సుబ్రహ్మణ్యంని అవమానకరంగా సీఎస్ పదవి నుంచి తప్పించింది. కూటమి సర్కారు పాలనలో సివిల్ సర్వెంట్ల వ్యవస్థకే అన్యాయం జరిగిపోతున్నట్టు ఆందోళన వ్యక్తం చేస్తున్న స్వర్ణజిత్‌సేన్, ప్రవీణకుమార్‌లకు -జగన్ జమానాలో సాగిన అసలు దుర్మార్గాలు కనిపించలేదా? అన్నదే ప్రజల ప్రశ్న. ఆనాడు ఏబీ వెంకటేశ్వరరావు పట్ల జగన్ సర్కారు అనుచిత తీరును ఖండించివుంటే -సివిల్ సర్వెంట్ల గురించి వకాల్తా తీసుకునే నైతిక హక్కు ఉండిఉండేది. ఆ పని చేయలేదు కాబట్టి.. వారిని జగన్ వత్తాసుదారులుగానే భావించాలి.

జగన్ జమానాలో -ప్రతిభ కలిగిన సీనియర్ అధికారులని పక్కనపెట్టి సర్కారుకు అనుకూలురైన కళంకితులకు సీనియార్టీతో సంబంధం లేకుండా ప్రాధాన్యత కలిగిన పోస్టింగులూ ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆ కోవకే వస్తారు. అర్హత లేకపోయినా అయాచితంగా లభించిన సీఎస్ పదవి జవహర్‌కు కోతికి కొబ్బరికాయ దొరికినట్టయ్యింది. తన వీరవిధేయతను, స్వామిభక్తిని చాటుకునేందుకు సీనియర్ ఐఏఎస్ హోదాను దిగజార్చారు. దొంగ ఓట్ల నమోదు దగ్గర నుంచి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకునే వరకు నిస్సిగ్గుగా, ఏకపక్షంగా వ్యవహరించారు. వీరితోపాటు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికీ అర్హతకు మించిన అవకాశమే లభించింది. సమర్థులైన, ప్రతిభ కలిగిన సీనియర్ అధికారులు ఉన్నప్పటికీ డీజీపీగా రాజేంద్రనాథ్‌రెడ్డిని నియమించడం -జగన్ జమానాలో జరిగిన పెద్ద తప్పుల్లో అదొకటి. అలాంటి అధికారుల ప్రవర్తనలో పరివర్తన తెచ్చేందుకు కూటమి సర్కారు కృషి చేస్తుంటే.. రోత రాతలతో దిగజారుడు రాజకీయం ప్రదర్శించడం వైసీపీకే చెల్లు.

జగన్ దురాగతాలకు బలైన ఉన్నతాధికారులు..

విధి నిర్వహణలో అత్యంత నిబద్ధత కలిగిన సీనియర్ ఐఏఎస్ ముద్దాడ రవిచంద్రను 2023 నుంచి.. మొన్నటి సార్వత్రిక ఎన్నికలు ముగిసేవరకూ పోస్టింగ్ ఇవ్వకుండా వీఆర్‌లో పెట్టి వైసీపీ సర్కారు అరాచకాన్ని ప్రదర్శించింది. సర్వీసులో నిజాయితీ కలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారిగా పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ శ్రీనరేష్‌కు పోస్టింగ్ ఇవ్వకుండా వేధింపులకు పాల్పడిందీ వైసీపీనే. 2019లో జగన్ సర్కారు గద్దెనెక్కిన వెంటనే.. యూపీ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ రాజమౌళిని 14 నెలలపాటు వీఆర్‌లో పెట్టి.. తరువాత పోస్టింగ్ ఇచ్చిన వారానికి యూపీకి సాగనంపిన చరిత్ర వైసీపీది కాదా? వైసీపీలో నెంబర్ 2 స్థానంలోవున్న విజయసాయి రెడ్డిని హైదరాబాద్‌లో కలిసే వరకు సీనియర్ ఐఏఎస్ సతీష్ చందర్‌కు పోస్టింగ్ కుడా ఇవ్వని అమానుషం వైసీపీది కాదా? కాంట్రాక్టర్‌కు మధ్యవర్తిత్వం చేస్తేగానీ ఐఏఎస్ అధికారి సాయిప్రసాద్‌కు పోస్టింగ్ ఇవ్వని వైసీపీ సర్కారు చర్య దారుణం కాదా? సిన్సియర్ ఆఫీసర్లుగా పేరు తెచ్చుకున్న ఐఏఎస్‌లు బాలసుబ్రమణ్యం, ఏబీ వెంకటేశ్వరరావు వంటి వారిని పోస్టింగ్ ఇవ్వకుండా వేధించడం 'ఆటవికం' కాదా?

శ్రీనివాసరాజు, చెరుకూరి శ్రీధర్, సి. నాగరాణి, క్రిష్ణకిశోర్, ఘట్టమనేని శ్రీనివాస్, ఎస్‌వి రాజశేఖర్ బాబు, కోయ ప్రవీణ్, భాస్కర్ భూషణ్, లక్ష్మీ నారాయణ, గంటా సుబ్బారావులాంటి ఉన్నతస్థాయి అధికారులను రాచి రంపాన పెట్టింది వైసీపీ సర్కారే. ఇలా అనేకమంది నిబద్ధత కలిగిన ఉన్నతాధికారులను జగన్ ప్రభుత్వం వేధించి, హింసించినప్పుడు నీలి మీడియా ఎందుకు కళ్లు మూసుకుంది? పైగా ప్రభుత్వ దుర్మార్గాన్ని నిస్సిగ్గుగా బలపరచలేదా? నేడు కళంకిత అధికారులను కేవలం వీఆర్‌లో పెడితే జగన్ ముఠా, నీలిమీడియా ఎందుకు భుజాలు తడుముకుంటోంది? జగన్‌రెడ్డి నేరాలు, దోపిడీలలో భాగస్వాములను కాపాడుకోవటానికి కాదా?

---

# భూ రికార్డులు సరిచేస్తాం

**రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా**



భోగాపురం మండలం బసవపాలెంలో గ్రామస్థులతో మాట్లాడి రెవిన్యూ రికార్డులు పరిశీలిస్తున్న శిశోదియా

విజయనగరం (చైతన్య రథం): రాష్ట్రస్థాయి భూరికార్డుల్లో తేడాలున్నట్టు క్షేత్రస్థాయి పర్యటనల్లో గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వెల్లడించారు. శుక్రవారం విజయనగరం జిల్లా పర్యటన సందర్భంగా ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. భూముల రికార్డుల పరిశీలన, రైతులు, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి రోజుకో జిల్లాచొప్పున పర్యటిస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22ఏ జాబితాలను పరిశీలించామన్నారు. కొన్ని రికార్డుల్లో, భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను సరిచేయమని ఆదేశాలను జారీ చేశామన్నారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకూ రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయన్నారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందా లేదా?, రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా.. లేదా? అన్నది కూడా పరిశీలించామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి సుమారు 80 వినతులు స్వీకరించామని, వాటన్నిటినీ పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని సిసోడియా వెల్లడించారు. మీడియా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ పాల్గొన్నారు.

శిశోడియా విస్తృత పర్యటన

ఇదిలావుంటే, రాష్ట్ర రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. శిశోడియా జిల్లాలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. భోగాపురం, ఎస్.కోట, వేపాడ మండలాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేశారు. భూరికార్డులను పరిశీలించి భూముల వర్గీకరణపై వివిధ ప్రభుత్వ శాఖలవద్ద రికార్డుల్లో తేడాలను గుర్తించారు. జిల్లా కేంద్రంలో ఆర్డీవోలు, తహశీల్దార్‌లు, సబ్ రిజిస్ట్రార్లతో సమావేశమై 22ఏ కేటగిరీ భూములు, ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్, భూముల రీసర్వే అనంతరం తలెత్తిన పరిస్థితులు, గృహనిర్మాణానికి అవసరమైన భూముల గుర్తింపు తదితర అంశాలపై సూచనలు చేశారు. భూముల వర్గీకరణ విషయంలో రానున్న రోజుల్లో తహశీల్దార్ వద్ద, రిజిస్ట్రార్‌ల వద్ద రికార్డులు ఒకేలా నమోదై వుండాలని స్పష్టంచేశారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి భూసమస్యలపై వినతులు స్వీకరించారు.

జిల్లా పర్యటన నిమిత్తం ఉదయం భోగాపురం మండలం పోలిపల్లి నిర్వాసితుల పునరావాస కాలనీకి చేరుకున్న రెవిన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని గ్రామ రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి భూముల క్రయవిక్రయాలపై సమాచారం సేకరించారు. అనంతరం భోగాపురంలో తహశీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సందర్శించి భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

బసవపాలెం చేరుకొని అక్కడ గ్రామస్థులతో మాట్లాడి భూసర్వే జరిగిన తీరుపై ఆరా తీశారు. భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరికైనా అందాయా? భూహక్కు పత్రాలు ఇచ్చారా లేదా? అనే అంశంపై మాట్లాడారు. ఎవరివద్దయినా పాస్‌పుస్తకాలు వుంటే చూపించాలని కోరారు. గ్రామంలోని రెవిన్యూ రికార్డుల్లో వున్న పలువురు భూయజమానుల పేర్లు చదివి వినిపించి వారి భూముల్లో ఎవరు సాగు చేస్తున్నారు, ఏయే పంటలు సాగు చేస్తున్నారని ఆరా తీశారు. గ్రామంలోని భూరికార్డులను పరిశీలించారు.

జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్‌లు, సబ్ రిజిస్ట్రార్‌లతో సమావేశమై పలు అంశాలపై సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భూసమస్యలపై వినతిపత్రాలు ఇచ్చేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం ఎస్.కోట, వేపాడ మండలాల పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

# అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి అడ్డుకట్ట

- వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- పేదలను హేళన చేసేలా వైకాపా ఎమ్మెల్యే మాటలు బాధాకరం
- మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- నులకపేట, మంగళగిరిల్లో క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి లోకేష్
- సామాన్యులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి



మంగళగిరి(చైతన్యరథం): అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో కూటమి ప్రభుత్వం పేదల ఆకలికి అడ్డుకట్ట వేసిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను కూటమి నేతలతో కలిసి మంత్రి లోకేష్ ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి లోకేష్ నివాళులు అర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన మంత్రి నారా లోకేష్.. అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియ, విరాళాల కోసం రూపొందించిన annacanteenstrust.ap.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించారు.

**వంద రోజుల్లోపే హామీ నిలబెట్టుకున్నాం**

గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగానే అన్న క్యాంటీన్ల ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నాం. 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. మిగతా వాటిని కూడా యుద్ధప్రాతిపదికన ప్రారంభిస్తాం. జగన్ రెడ్డి పాలనలో ఒకే ఒక్క సంతకంతో అన్న క్యాంటీన్లను మూసేశారు. దీనిపై శాసనమండలిలో నేను నిలదీయగా.. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చారు. కానీ తరువాత ఆ ఊసే ఎత్తలేదు. ప్రశ్నిస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని చెప్పారని మంత్రి లోకేష్ అన్నారు.

## ప్రతిపక్షంలో మంగళగిరి ప్రజల కోసం 4 అన్న క్యాంటీన్ల నిర్వహణ

ప్రతిపక్షంలో ఉండగా మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం నారా లోకేష్ 4 అన్న క్యాంటీన్లను నిర్వహించారు. మంగళగిరి పట్టణం, తాడేపల్లిలోని నులకపేట, దుగ్గిరాలలోని రైలుపేట, రేవేంద్రపాడులో సొంత నిధులతో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశారు. రూ.2కే మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. వందలాది మంది పేద ప్రజల ఆకలి తీర్చారు. దీంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సొంత నిధులతో తోపుడు బండ్లు, ప్రజల దాహార్తి తీర్చేందుకు జలధార వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్యరథాలు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చేనేతలకు మగ్గాలు, స్వర్ణకారులకు పనిముట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పాదచారులు సేదదీరేందుకు సిమెంటు బల్లలు అందజేశారు.

## సామాన్యులతో కలిసి అల్పాహారం..

మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ప్రారంభించిన అన్న క్యాంటీన్‌లో సామాన్యులతో కలిసి మంత్రి నారా లోకేష్ టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా తనతో పాటు టిఫిన్ చేస్తున్న అజయ్ నగర్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు జోసఫ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎంత కూలీ వస్తుందని, గతంలో రాజధాని పనులు ఉన్నప్పుడు ఎలా ఉండేదని ఆరా తీశారు. ప్రస్తుతం తనకు రోజుకు రూ.700 కూలీ వస్తుందని, భార్యా పిల్లలు ఉన్నారని జోసఫ్ తెలిపాడు. మరో నెలరోజుల్లో అమరావతి పనులు ప్రారంభమవుతాయని, అప్పుడు ఖాళీ ఉండదని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## జగన్ రెడ్డి వృథా ఖర్చుతో పేదలకు మూడు పుటలా అన్నం లభించేది

జగన్ రెడ్డి మన పాస్ పుస్తకాలపైన, సర్వేరాళ్లపైన తన ఫోటోలు ముద్రించేందుకు రూ.700 కోట్లు ఖర్చు చేశారు. విశాఖ రుషికొండపై రూ.500 కోట్ల ఖర్చుతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించారు. సొంత పత్రిక సాక్షికి 50శాతం ఐ అండ్ పీఆర్ బడ్జెట్ రూ.400 కోట్లతో ప్రకటనలు ఇప్పించారు. 203 అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చవుతోంది. రుషికొండ ప్యాలెస్‌కు పెట్టిన డబ్బులతో నిరుపేద కుటుంబాలకు రెండున్నర సంవత్సరాలు మూడు పూటలా భోజనం లభించేది. సాక్షికి ఇచ్చిన డబ్బులు ద్వారా రెండేళ్లు, సర్వే రాళ్ల ఖర్చు, పాస్ పుస్తకాల బదులు మూడేళ్లు అన్న క్యాంటీన్లు నడిపించవచ్చు. అన్న ఎన్టీఆర్ పేద ప్రజలే తమ దేవుళ్లని నినదించారు. నాడు, నేడు ఎప్పుడూ టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు నిరుపేద కుటుంబాల గురించే ఆలోచిస్తాయి. అందులో భాగంగానే మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామని మంత్రి లోకేష్ చెప్పారు.

## పేదవారిని ఎగతాళి చేసేలా వైకాపా ఎమ్మెల్యే మాట్లాడటం బాధాకరం

అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం. మీరు చేతగానివాళ్లు. నిరుపేద కుటుంబాలకు మూడు పూటలా భోజనం పెట్టలేని అసమర్థులు. నిరుపేద కుటుంబాలను అవమానించే హక్కు మీకు ఎవరిచ్చారు? దీనిపై ఫేక్ జగన్ ఎక్కడా స్పందించరు. కనీసం ఖండించలేదు. ఏ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల గురించి ఆలోచిస్తోందో, ఎవరు పెత్తందార్ల గురించి ఆలోచిస్తున్నారో ప్రజలందరూ గమనించాలని మంత్రి లోకేష్ అన్నారు.

## మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం

మంగళగిరి ప్రజలను నన్ను భారీ మెజార్టీతో ఆశీర్వదించారు. నాపై బాధ్యత చాలా పెరిగింది. ఎన్నికల ప్రచారంలో నేను మంగళగిరి ప్రజలకు అనేక హామీలు ఇచ్చా. పద్ధతి ప్రకారం ఆ హామీలన్నీ నెరవేరుస్తాం. మొదటి మూడేళ్లలోనే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా. దశాబ్దాలుగా మంగళగిరి ప్రజలు ప్రభుత్వ, రైల్వే, కొండ, వాగు పోరంబోకు భూముల్లో నివసిస్తున్నారు. వారికి శాశ్వత భూహక్కులు కల్పించే ప్రక్రియ ప్రారంభించాం. చేనేత సోదరులకు జీఎస్టీ రద్దుపై కేంద్రంతో సంప్రదించాం. అవసరమైతే రాష్ట్రమే జీఎస్టీ చెల్లిస్తుందని హామీ ఇచ్చా. స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం. వారికి అత్యాధునిక నైపుణ్యశిక్షణ అందిస్తాం. దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేశాం. త్వరలోనే దీనిని ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ, 24 గంటల తాగునీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగలు ఏర్పాటు వంటి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం. ప్రతి హామీని తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా నిలబెట్టుకుంటాం. మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నరసింహ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తాం. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రణాళికలను ప్రజల ముందు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదు

తిరుమలలో మొట్టమొదటి సారిగా అన్న ఎన్టీఆర్ అన్నదానం ప్రక్రియను ప్రారంభించారు. దాతలు ఆనాడు రూ.3కోట్లు అందజేశారు. ఇప్పుడు దాదాపు రూ.1800 కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్లు అన్నదానం ట్రస్ట్ కు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా మూడు పుటలా భక్తులకు అన్నదానం చేస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో శాశ్వతంగా అన్న క్యాంటీన్లు నడవాలనేది మా లక్ష్యం. ఇందుకోసం పారదర్శకంగా ట్రస్ట్ ఏర్పాటుచేస్తాం. దాతలు ముందుకు రావాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. పెనుమత్స శ్రీనివాసరాజు కోటి విరాళంతో పాటు వచ్చే ఐదేళ్లు కోటి రూపాయలు ఇవ్వనున్నారు. నా తల్లి భువనేశ్వరి కూడా కోటి విరాళం ఇచ్చారు. అందరూ ముందుకు రావాలని పిలుపునిస్తున్నా. పవిత్ర బాధ్యత మనపై ఉంది.

తరువాయి 5లో..





# అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి అడ్డుకట్ట

4వ పేజీ తరువాయి..

ఆకలిలేని ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కలిసికట్టుగా సాధిద్దాం. ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదని మంత్రి లోకేష్ అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేస్తాం**

ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 50శాతం అడ్మిషన్లు మాత్రమే ఉన్నాయి. అడ్మిషన్లు పెంచాల్సిన బాధ్యత నాపై ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలను నిర్లక్ష్యం చేయడంతో 2 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఉపాధ్యాయులు బోధనపైనే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం. సెర్చ్ కమిటీ ఏర్పాటుచేసి త్వరలోనే యూనివర్సిటీల్లో శాశ్వత వీసీలను నియమిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

**అంబేద్కర్ పేరు తీసేసి జగన్ రెడ్డి పేరు పెట్టుకున్నారు**

జగన్ రెడ్డి సైకో నే కాదు ఫేక్ కూడా. ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజుకో అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. అంబేద్కర్ స్మృతివనం వద్ద అంబేద్కర్ పేరు కంటే జగన్ రెడ్డి పేరు పెద్దదిగా ఉండటంతో బాధపడిన కొంతమంది దళిత యువకులు జగన్ రెడ్డి పేరు పీకేశారు. తొలగించింది జగన్ రెడ్డి పేరుని. అంతకుమించి ఏమీ చేయలేదు. విగ్రహానికి ఏదో జరిగినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు పెడితే జగన్ రెడ్డి వచ్చిన తర్వాత తీసేసి తన పేరు పెట్టుకున్నారు. ముందు దీనికి సమాధానం చెప్పాలని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు.

**ప్రజాసంపదను లూటీ చేస్తే చర్యలు తీసుకోకూడదా?**

చట్టాన్ని ఉల్లంఘించి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బందిపెట్టిన వారిని వదలిపెట్టనని ఆనాడు నేను స్పష్టంగా చెప్పా. జోగి రమేష్ కుమారుడు అగ్రిగోల్డ్ భూములు కొనుగోలు చేసి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై చర్యలు తీసుకోకూడదా? లిక్కర్, ఇసుక దందాలపైనా చర్యలు తీసుకుంటాం. అడ్డగోలుగా ప్రజాసంపదను లూటీ చేస్తే చర్యలు తీసుకోకూడదా? ఎన్నికల ప్రచారంలో రెడ్ బుక్ ఊరారా చూపించా. ప్రజలు మాకు అనుకూలంగా స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ప్రజలు కూడా చాలా స్పష్టంగా ఉన్నారు. కక్షసాధింపుల ఆలోచన మాకు లేదు. అధికారులందరినీ తీసేయాలనే ఆలోచన లేదు. బాగా పనిచేసిన వారిని ప్రోత్సహిస్తాం. గత ప్రభుత్వంలో విద్యాశాఖలో కూడా పెద్దఎత్తున కుంభకోణాలు జరిగాయి. స్కూల్ కిట్ల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయి. దీనిపై కమిటీ వేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఘోర ఓటమి తర్వాత కూడా వైకాపాకు బుద్ధి రాలేదు**

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికపై వైకాపా నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారు. ఎన్డీయే కూటమికి 164 స్థానాల్లో ప్రజలు పట్టంకట్టిన తర్వాత కూడా వైసీపీకి బుద్ధిరాలేదు. ఎవరైనా కూటమిలో చేరాలంటే రాజీనామా చేసిన తర్వాతనే చేర్చుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. వైకాపా హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏవిధంగా జరిగాయో మనం చూశాం. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను ఇంట్లో కట్టేసి, హౌస్ అరెస్టులు చేశారు. అడ్డగోలుగా రిగ్గింగ్ చేశారు. మాకు ఎమ్మెల్సీ ముఖ్యం కాదు.. ఎవరికైనా సరే రాజీనామా చేసిన తర్వాతనే కూటమిలో చేర్చుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలతో పాటు అధికారులు, అక్షయపాత్ర నిర్వాహకులు పాల్గొన్నారు.





















చైతన్యరథం

# టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటీ!





- ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- ఎయిర్ పోర్టు వరకూ వెళ్లి వీడ్కోలు పలికిన వైనం

అమరావతి (చైతన్యరథం): టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు సచివాలయానికి వచ్చిన చంద్రశేఖర్‌తో లోకేష్ ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రోత్సాహకాలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, రెన్యువబుల్ ఎనర్జీ, టెలికమ్యూనికేషన్స్, కెమికల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆహార ఉత్పత్తుల రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని, ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు సహకరించే అన్నిరకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఇందుకు మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ కోరారు. మంత్రి ప్రతిపాదనలపై చంద్రశేఖరన్ స్పందిస్తూ ఏపీలో పెట్టుబడులకు తాము సుముఖంగా ఉన్నామని, పూర్తిస్థాయి ప్రతిపాదనలతో మరోమారు కలుస్తామని తెలిపారు. ముఖ్యమంత్రితో చంద్రశేఖరన్ సమావేశం అయిన అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు వరకు వెళ్లి చంద్రశేఖరన్ కు మంత్రి లోకేష్ వీడ్కోలు పలకటం విశేషం.

# నిరంతరాయంగా అన్న క్యాంటీన్లు



- రూ.15కే పేదలకు మూడుపూటలా నాణ్యమైన భోజనం
- రాష్ట్రంలో మొత్తం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం
- గత వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు మూసేసి నిరుపేదల కడుపు కొట్టింది
- ఎంతో మంది దాతలు ముందుకొస్తున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నాం
- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి
- నెల్లూరులో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి, నాయకులు
- నిరుపేదలకు స్వయంగా వడ్డించి, కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేదలకు 15 రూపాయలకే మూడుపూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం చేపల మార్కెట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు స్వయంగా మంత్రి నారాయణ టిఫిన్ వడ్డించి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. చాలా బాగుంది సార్... అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నేతలు, పేదలతో కలిసి మంత్రి నారాయణ కూడా అల్పాహారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. గురువారం గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన సీఎం నారా చంద్రబాబునాయుడు.. శుక్రవారం ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లు, మంత్రులు,ఎంపీలు, ప్రజాప్రతినిధులు ప్రారంభించాలని ఆదేశించారన్నారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 99 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. భారతదేశంలో ఎక్కడ కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు వస్తున్నారన్నారు. అందులో శ్రీనివాసరాజు అనే దాత కోటి రూపాయలు ఇచ్చారన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా కోటి రూపాయలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గురువారం గుడివాడలో అన్న క్యాంటీన్ దగ్గర మరో రూ. 58 లక్షలు విరాళాలను దాతలు అందచేశారన్నారు. ఈ విధంగా కార్పస్ ఫండ్ డెవలప్ చేసి అన్న క్యాంటీన్లను శాశ్వతంగా ఉంచాలని సీఎం చెప్పారన్నారు. క్యాంటీన్లకు ఆహారం సరఫరా బాధ్యతను స్వచ్ఛంద సంస్థ అయిన అక్షయపాత్ర వారికి ఇచ్చామన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తున్నామని, కానీ తమ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం 15 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నామన్నారు. మిగతా రూ. 75లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిని సుదీర్ఘంగా ప్రశ్నించిన పోలీసులు

- చంద్రబాబు నివాసంపై దాడి కేసు

అమరావతి: గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ను మంగళగిరి పోలీసులు శుక్రవారం సుదీర్ఘంగా విచారించారు. సుమారు గంటా నలభై నిమిషాల పాటు జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించారు. ఆ రోజు దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని వాహనాల్లో వచ్చారు? ఎంత మంది దాడిలో పాల్గొన్నారు? ఎవరి ఆదేశంతో దాడికి పాల్పడ్డారు? దాడికి ముందస్తు ప్రణాళిక రచించారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేశారు. జోగి రమేష్‌తో పాటు ఆయన డ్రైవర్ తాండ్ర రాముని కూడా పోలీసులు ప్రశ్నించారు.

## దుబాయ్ వెళ్లేందుకు యత్నం.. దేవినేని అవినాష్‌కు చుక్కెదురు

- వెనక్కి పంపిన శంషాబాద్ విమానాశ్రయ అధికారులు

హైదరాబాద్/అమరావతి: విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన వైసీపీ నేత దేవినేని అవినాష్ ప్రయత్నాన్ని మంగళగిరి పోలీసులు అడ్డుకున్నారు. గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లేందుకు దేవినేని యత్నించారు. ఈ క్రమంలో మంగళగిరి పోలీసులకు శంషాబాద్ విమానాశ్రయం అధికారులు సమాచారమిచ్చారు. అవినాష్‌పై కేసులు ఉన్నందున ప్రయాణానికి అనుమతి ఇవ్వొద్దని పోలీసులు తెలిపారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయం నుంచి దేవినేని అవినాష్ వెనక్కి వెళ్లిపోయారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయిన విషయం తెలిసిందే.



## చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పూర్వవైభవం రావాలి

- తిరుమల స్వామివారిని ప్రార్థించానన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

తిరుమల(చైతన్యరథం): చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబును ఆశీర్వదించాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించానన్నారు. తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని శుక్రవారం అయ్యన్నపాత్రుడు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలల్లో రాష్ట్రం రాక్షసుల చేతిలో ఎంతగానో నష్టపోయిందన్నారు. ఇటీవలి ఎన్నికల్లో పనిచేసే నాయకుడిని ప్రజలు ఎన్నుకున్నారన్నారు. ఎంతో మంది దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేశారన్నారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకోవాలన్నారు. స్వామివారి దర్శనం అనంతరం వెంగమాంబ అన్నదాన సత్రంలో కుటుంబ సభ్యులతో కలిసి అయ్యన్నపాత్రుడు అన్నప్రసాదం స్వీకరించారు.

## జిల్లా కేంద్రంగా హిందూపురం

- ముఖ్యమంత్రిని కోరతానన్న ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం: ముఖ్యమంత్రి చంద్రబాబుకు హిందూపురం అంటే ఎనలేని అభిమానం ఉందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆ అభిమానంతోనే ఇక్కడ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూపురంను జిల్లా కేంద్రంగా చేయాలని సీఎంను కోరుతామని తెలిపారు. జిల్లాకు సత్యసాయి పేరును అలాగే ఉంచి... జిల్లా కేంద్రంగా హిందూపురంను చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తామని చెప్పారు. సత్యసాయి జిల్లా హిందూపురంలో రెండు చోట్ల అన్న క్యాంటీన్లను శుక్రవారం బాలకృష్ణ ప్రారంభించి పేదలకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి టీడీపీ అధికారంలోకి రావడం, అన్న క్యాంటీన్లను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలయ్య చెప్పారు. పేదలకు మూడు పూటలా కడుపునిండా భోజనం అందించాలనే అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని బసవతారకం ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగురవేసి అమ్మను తలుచుకున్నానని... ఈ రోజు అన్న క్యాంటీన్లను ప్రారంభించి నాన్నను తలుచుకున్నానని చెప్పారు.

## వయనాడ్‌కు ఏపీ ప్రభుత్వ సాయం రూ.10 కోట్లు

అమరావతి: వయనాడ్ బాధితులకు ఏపీ సర్కార్ అండగా నిలిచింది. కేరళలోని వయనాడ్ బాధిత కుటుంబాల కోసం సీఎం చంద్రబాబు ప్రభుత్వం రూ. 10కోట్ల విరాళాన్ని ప్రకటించింది. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కేరళ సీఎం సహాయనిధికి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. వయనాడ్‌లో గత నెల 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 400 మందికి పైగా ప్రజలు మరణించగా.. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. బాధితులంతా సర్వస్వం కోల్పోయారు. వారికి అండగా నిలవడానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని కేరళ ప్రభుత్వం కోరింది. బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ నేతలు, కంపెనీల అధినేతలు, ప్రముఖులు, సామాన్యులు ముందుకువచ్చారు.

చైతన్యరథం

# తప్పు చేయకపోతే వైసీపీ నేతలకు భయమెందుకు?

- విదేశాలకు పారిపోవాలని యత్నించడం ఎందుకు?
- కొందరు నేతలు ఎక్కడ దాక్కున్నారో కూడా తెలవదు
- తప్పు చేశారు గనుకే రెడ్‌బుక్ చూసి వణికిపోతున్నారు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ



మంగళగిరి (చైతన్యరథం): రెడ్‌బుక్ చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారని... తప్పు చేసిన వారు తప్పిం చుకోలేరని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్‌తో కలిసి ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడి యాతో మాట్లాడారు. తప్పు చేయనప్పుడు వైసీపీ నేతలకు భయమెందుకు? విదేశాలకు పారిపోవడానికి యత్నించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్ విదేశాలకు పారిపోవాలని చూడగా లుక్ అవుట్ నోటీ సులతో పోలీసులు అడ్డుకున్నారన్నారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ లాంటి నేతలు ఎక్కడ దాక్కున్నారో తెలియదన్నారు. తప్పు చేయబట్టే వైసీపీ నేతలు కలుగులోకి వెళ్లి దాక్కొంటున్నారని విమర్శించారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో నుంచి పుట్టుకొచ్చిన రెడ్‌బుక్‌ను చూసి వైసీపీ నేతలు గజగజలాడుతున్నారన్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించే నాయకు డని తెలిపారు. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. లోకేష్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూకసాని బాలాజీ, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మౌలానా ముస్తాక్ అహ్మద్‌తో పాటు పలువురు టీడీపీ నేతలతో ప్రజల నుంచి వినతులు స్వీకరించినట్లు తెలిపారు.

### దాడి కేసులో నిందితులపై చర్యలు తీసుకోవాలి

అధికారం మదంతో నాడు జోగి రమేష్ పెడన నియోజకవర్గంలోని గూడూరు, కృత్తి వెన్ను మండలాల నుంచి రౌడీలు, వైసీపీ కార్యకర్తలను తీసుకువచ్చి చంద్రబాబు ఇంటిపై పైశాచికంగా దాడికి తెగబడ్డారని ఆ మండలాల టీడీపీ నేతలు, కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. దాడులకు తెగబడిన చీలంకుర్తి వెంకట శివకృష్ణ, ఈడా కిషోర్, ఆకన సాయికుమార్, ఫులగం నాయుడు, పాలపర్తి జాన్‌రత్నం, మంద్రు సాల్మన్‌రాజు, కారుమంచి కామేశ్వర రావు, పిండి వెంకన్నబాబు, మోటేపల్లి రత్నారావు, అల్లంశెట్టి నిరంజనరావులతో పాటు మిగిలిన వారి పేర్లు అర్జీలో పొందుపరిచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం స్వర్ణ భారతి నగర్ 19వ లైన్ నివాసితులు (ముస్లింకు కుటుంబాలు) వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది రౌడీ మూకలు వచ్చి తమ ఆడ వాళ్ల స్నానాల కోసం ఏర్పాటు చేసుకున్న బాత్ రూంలను ధ్వంసం చేసి స్థలాలను కబ్జా చేశారని వాపోయారు. తమను బెదిరించి తమ ఇళ్లకు కరెంట్ కట్ చేసి కరెంట్ మీటర్లు పీకించారని, తమకు న్యాయం చేయాలని కోరారు.

### స్థలం కబ్జా చేసి వైసీపీ నేతలతో అక్రమంగా నిర్మాణాలు

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు దివ్యాంగులు తమకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని, వైసీపీ నేతలతో కలిసి అక్రమ నిర్మాణాలకు సహకరించిన సీఎస్ఆర్ స్వామితో పాటు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు అర్జీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరు ద్యోగులను మభ్యపెట్టి కాలం గడిపినందున తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. డీఎస్సీ కోసం లక్షలు కోచింగ్‌లకు పెట్టి చితికిపోయామని దయచేసి ప్రకటించే డీఎస్సీలో కనీస వయసు పరిమితిని ప్రస్తుతం ఉన్న దానికి ఐదేళ్లు పెంచి ఆదుకోవాలని నిరుద్యోగులు కోరారు.

### ఉద్యోగాల నుంచి తొలగించి కేసులు పెట్టించారు

ఏపీఎస్ఎస్ఏటీ-టీడీ సంస్థలో డీఆర్పీలుగా పనిచేస్తున్న తమను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని, దళిత సంఘ నేతలతో న్యాయపోరాట దీక్ష చేయడంతో తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు ఆర్డర్ కాపీ ఇచ్చి విధుల్లోకి తీసుకోలేదని అభ్యర్థులు వాపోయారు. తాను ఉన్నంతవరకు విధుల్లోకి తీసుకునే ప్రసక్తి లేదని ప్రస్తుత డైరెక్టర్ జగదీష్ అన్నారని, తన బావ నాటి ఎమ్మెల్యే మొండితోక అరుణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి చట్టపరంగా చర్యలు తీసుకుంటానని బెదిరించి మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టి నాలుగురోజులు పోలీసులతో కొట్టించాడని వాపోయారు. తమకు కొట్టించిన జగదీ ష్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

### నా పొలాన్ని వైసీపీ నేతలు వేరొకరి పేరుపై మార్చారు

జగన్‌రెడ్డి పెట్టించిన అక్రమ కేసులలో చంద్రబాబు జైల్లో నుంచి బయటకు వచ్చారన్న ఆనందంలో టపాసులు పేల్చితే రీ సర్వే పేరుతో వైసీపీ నేతలు తన పొలాన్ని ఎన్నికల ముందు మరొకరి పేరుపైకి మార్చారని చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరుకు పాచిగుంట పంచాయతీకి చెందిన వడివేలు వాపోయారు. వైసీపీ నేతల అరాచకాలను అరికట్టి తన పొలం తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరాడు. జలజీవన్ పథకంలో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పిల్లికుంట తండాకు రూ.17 లక్షలు, నాగరాజు తండా గ్రామానికి రూ.23 లక్షలు, మెట్టతోడు తండాకు రూ.23 లక్షలు మంజూరు అయిన ప్పటికీ ఆ నిధులను ఖర్చు చేయడం లేదని, దీంతో ఆ గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని నేడు ఆ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

### వైసీపీ నేతలు స్థలం కబ్జా చేశారు

ఉండటానికి ఇల్లు లేక ఇంటి కోసం 2006లో స్థలం కొనుక్కుంటే దాన్ని కబ్జా చేశారని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే మేకపాటి రాజగోపాల్ చొరవతో దానిని పోలీసులు నీరుగార్చా రని.. స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని... భూ ఆక్రమణపై విచారించి తన స్థలంలో అక్రమ నిర్మాణాలు ఆపాలని నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కుడములదిన్నెపాడుకు చెందిన మల్లె వెంకటేశ్వరరావు వాపోయాడు.

గత ప్రభుత్వంలో బాపులపాడు మండలంలోని కోడూరుపాడు, అంపాపురం గ్రామాల్లో వైసీపీ నాయకుల అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి పంటలు పండించు కుంటు న్నారని వాటిని కాపాడాలని సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు.

### అక్రమ కేసులు పెట్టించి వేధించారు

తాను మీడియాలో పనిచేస్తున్నానని.. తన యజమాని ఒక వార్తను పెట్టి గ్రూప్‌లో షేర్ చేయమంట షేర్ చేసినందుకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఆదేశాలతో తనపై అక్రమం గా కేసులు బనాయించి రిమాండ్‌కు పంపారని.. తనకు న్యాయం చేసి అక్రమ కేసు కొట్టే సేందుకు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చౌటుపాలెంకు చెందిన తోకల సురేష్ వాపోయాడు.

### వీధి లైట్లకు బిల్లులు ఇప్పించాలి

టీడీపీ ప్రభుత్వంలో పల్లెల్లో అంధకారం తొలగిం చేందుకు వీధి లైట్ల ఏర్పాటుకు చంద్రన్న వెలుగు స్కీమ్ కింద శ్రీకారం చుట్టగా 2019లో వైసీపీ వచ్చిన తర్వాత చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని... తనకు రావాల్సిన వర్క్ బిల్లులను వెంటనే ఇప్పించాలని విశాఖ జిల్లాకు చెందిన కె.వి.రమణబాబు వేడుకున్నాడు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం భల్లుఖానుడు పాలెం గ్రామ రైతులు తమ వరి పంట పొలాలు ఎండి పోతున్నాయని కాలువలకు నీరు విడిచినా తూముకాడ, గుర్రపు డెక్క మేట వేయడంతో శివారు ప్రాంతాలకు నీరు రాక పంట మొత్తం ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంటనే సంబంధిత అధికారుల కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

### సమస్యలపై వినతులు

వీటితో పాటు గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు, పింఛన్‌దారుల సమ స్యలు, పెండింగ్ బిల్లుల సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలు, ఎడ్యుకేషన్ లోన్ సమస్యలు, ఉద్యోగ బదిలీలు, నామినేటెడ్ పదవులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సీఎంఆర్ఎఫ్, రేషన్‌కార్డు సమస్యలు, పంట కాలువ సమస్యలు ఇలా వినతులతో అర్జీదారులు పోటెత్తారు.









రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు.

# పేదోడికి పట్టెడన్నం!

## ఆకలి తీర్చడానికి మించిన సేవ ఏముంటుంది: మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): పేదల ఆకలి తీర్చేవారే అసలైన నాయకులు అనిపించుకుంటారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అన్న క్యాంటీన్‌ను ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణతో కలిసి మంత్రి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పలువురికి అల్పాహారం వడ్డించారు. పేదల అభ్యున్నతి, ఆకలి తీర్చేవిషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఉపాధి కోసం గ్రామాల నుండి పట్టణాలకు వచ్చే వారికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగకరం అన్నారు. కేవలం రూ.5తో కడుపు నిండా అన్నం పెట్టే వ్యవస్థను గత పాలకులు ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేశారన్నారు. అలాంటి వ్యవస్థలో అవినీతి అని ఆరోపణలు చేయడం తప్ప ఐదేళ్లో రూపాయి అవినీతి కూడా నిరూపించలేకపోయారు. పేదలకు నోటి దగ్గర తిండిని దూరం చేశారు. నిత్యం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో అడుగులు వేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను



ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. శాశ్వతంగా ఉండేలా తీర్చిదిద్దడనికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అందుకే దాతల నుండి విరాళాల స్వీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏది ఏమైనా పేదలకు కడుపు నిండా భోజనం పెట్టడం, ఉపాధి అవకాశాలు కల్పించి మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడమే తమ ప్రభుత్వ తక్షణ కర్తవ్యమని రవీంద్ర తెలిపారు.

**గౌతు లచ్చన్నకు మంత్రి నివాళి**

సాహసానికి, కార్యదక్షతకు, నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం సర్దార్ గౌతు లచ్చన్న అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణతో కలిసి మచిలీపట్నంలో లచ్చన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ దేశంలో పటేల్ తర్వాత సర్దార్ బిరుదుపొందిన ఏకైక నాయకుడిగా లచ్చన్న గుర్తింపు పొందారన్నారు.

# జీజీహెచ్‌లు సమూల ప్రక్షాళన

- ప్రజలకు సంతృప్తికర వైద్య సేవలే సర్కారు లక్ష్యం
- సేవల మెరుగుకు 30 అంశాలతో కార్యాచరణ
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు
- ఎన్టీఆర్ వైద్య సేవల్లో అంతరాయం ఉండదు
- గత పాలకుల అవకవతకలపై లోతైన దర్యాప్తు
- వైద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజలకు సంతృప్తికర వైద్య సేవలు అందించాలన్న కృతనిశ్చయంతో ఎన్డీయే ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులేస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్ర వైద్య విధానాన్ని ఎంతగా భ్రష్టుపట్టించాలో అంతా పట్టించింది. ఆ పరిస్థితిని అధిగమించడానికే ప్రణాళికలు సిద్ధం చేశాం.



అమరావతి (అమరావతి): ప్రజలకు సంతృప్తికరస్థాయిలో మెరుగైన వైద్య సేవలందించేలా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల ప్రక్షాళనకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల పనితీరు మెరుగుకై 30 అంశాల కార్యాచరణ ప్రణాళికను స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాదిపదికన అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లు మరియు ఇతర ఆసుపత్రుల ప్రతినిధులతో మేథోమదన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యాచరణ రూపొందించామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్య కార్యక్రమాలను మెరుగుపర్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఓపీ సేవల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడటం, రోగులకు సహకరించేందుకు హెల్త్ డెస్కుల ఏర్పాటు, వైద్యులు, రోగనిర్ధారణ పరికరాలు, యంత్రాల పనితీరును పర్యవేక్షించడం, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చడం, వైద్యాధికారులు, సిబ్బంది కొరత నివారణకై ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, సూపర్ స్పెషాలిటీ సేవలతోపాటు అధునాతన శస్త్ర చికిత్సలు, అవయవ మార్పిడి చికిత్సలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రల్లో అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 వేల వైద్యాధికారుల సేవలు అవసరం ఉండగా, ప్రస్తుతం 3,100 వైద్యాధికారుల కొరత ఉందని, ఖాళీ పోస్టుల భర్తీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. మూడునుండి ఆరు మాసాల కాలవ్యవధిలో స్వల్పకాలిక ప్రణాళికను, ఏడాది వ్యవధిలో మధ్యకాలిక ప్రణాళికను అమలు చేయడంతో పాటు దీర్ఘకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఆహ్లాదకరంగా ఆస్పత్రి ప్రాంగణాలు**

స్వల్పకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా ఆసుపత్రుల ప్రాంగణాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం, టాయిలెట్లు, బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పటిష్టంగా నిర్వహించడం, స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, మహాప్రస్థానం వాహనాలు అవసరం మేరకు సమకూర్చుకోవడం, మగ నర్సింగ్ ఆర్డర్లీ (ఎంఎన్‌ఓ)లు, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ (ఎఫ్ఎన్‌ఓ)లు, ల్యాబ్ మరియు ఇతర సాంకేతిక నిపుణుల కొరతను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీనియర్లు/ స్పెషలిస్ట్ వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చూడటం, టెస్టుల రిపోర్టు వివరాలు ఎస్ఎంఎస్. ద్వారా రోగులకు తెలియజేయడం, ఆసుపత్రుల్లో అవినీతిని నియంత్రించేందుకై '104'కి కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రోత్సహించడం మరియు '108' సర్వీస్ సిబ్బంది మరియు క్యాజువాలిటీ వైద్యుల బృందం మధ్య సమర్ధవంతమైన సమన్వయం ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

**రోగనిర్ధారణ పరికరాలపై దృష్టి**

ఏడాది కాలంలో మధ్యకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా ఎక్స్-రే యంత్రాలు, సిటి స్కాన్లు, ఎంఆర్ఐ, వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ సిస్టమ్స్‌వంటి వివిధ రోగనిర్ధారణ పరికరాలు మరియు యంత్రాలు అవసరాల మేరకు సమకూర్చుకోవడం, వివిధ విభాగాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు టెక్నీషియన్లు, ఎంఎన్ఓలు/ ఎఫ్ఎన్ఓలు వంటి కీలక పోస్టులను భర్తీ చేయడం, ఆపరేష్ థియేటర్లలో సూక్ష్మజీవుల సంక్రమణ (ఇన్ఫెక్షన్)ను నివారించడానికి శీతలీకరణ (ఏసీ) వ్యవస్థను పటిష్టంచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అదేవిధంగా దీర్ఘకాలిక ప్రణాళిక అమల్లో భాగంగా అన్ని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులలో కార్డియాలజీ, కార్డియో థొరాసిక్ సర్జరీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ, గ్యాస్ట్రో-ఎంటరాలజీ, ఎండోక్రైనాలజీ, క్యాన్సర్ కేర్ (రేడియేషన్ అంకాలజీ, రేడియో థెరపీ మరియు సర్జికల్ ఆంకాలజీ) సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గుండె, మూత్రపిండాలు, కాలేయంవంటి అవయవ మార్పిడి సేవలను, వైద్యులకు సమర్ధవంతమైన డిజిటల్ లైబ్రరీ సేవను అందుబాటులోకి తేవడంతో పాటు, నాణ్యతతో కూడిన ఆధునిక వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవల్లో అంతరాయం ఉండదు**

ఎన్టీఆర్ వైద్య సేవల్లో ఎటువంటి అంతరాయం ఉండబోదని మీడియా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లింపునకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతలో రూ.162 కోట్లు, రెండో విడతలో నేడు రూ.200 కోట్లు ఇవ్వడం జరిగిందని, మరో వారం రోజుల్లో రూ.300 కోట్లు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోషియేషన్ దాదాపు 13సార్లు నోటీసుల ఇచ్చినా సరే స్పదించలేదని, కానీ తమ ప్రభుత్వానికి ఒకసారి నోటీసు ఇచ్చిన వెంటనే స్పందిస్తూ ఆయా ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి ఇప్పటి వరకూ దాదాపు రూ.662 కోట్లు చెల్లించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు. ఈ పథకం క్రింద ఇప్పటి వరకూ దాదాపు రూ.2,100 కోట్లు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సి ఉందని, మరో రూ.400 కోట్లు అప్ లోడ్ చేయాల్సి ఉందన్నారు. మొత్తం మీద రూ.2,500 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే 35 శాతం మేర బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు. అసోషియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రతి నెలా వారికి చెల్లింపులు చేసే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోనున్నామని మంత్రి తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకవతకలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని, ఎవర్నీ వదిలిపెట్టేదిలేదని మంత్రి స్పష్టం చెప్పారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ సి.హరికిరణ్, ఏపీఎంఐడిసి ఎం.డి. మరియు ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవో డా.జి.లక్ష్మీషా, వైద్య విద్య సంచాలకులు డా.నరసింహం, వైద్య విద్య అదనపు సంచాలకులు రఘునందన్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కంటే జగన్‌రెడ్డి గొప్పవాడా?

- ప్రజలు ఛీకొట్టినా బుద్ధి మార్చుకోలేదు
- ఐదేళ్లు రాజారెడ్డి రాజ్యాంగాన్నే అమలు చేశారు
- ఫేక్ ప్రచారాలతో విగ్రహ రాజకీయాలు సిగ్గుచేటు
- స్మృతివనంపై చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారు
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): ప్రజలు ఛీకొట్టినా జగన్ తీరులో ఏ మాత్రం మార్పు లేదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఇప్పటికీ వైసీపీ నేతలు ఫేక్ రాజకీయాలనే నమ్ముకుని పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ నాయకుడైనా ఓటమి తరువాత తనలో మార్పు తెచ్చుకుని బుద్ధిగా మసులు కుంటారని, కానీ జగన్‌రెడ్డి ప్రజల కోసం పనిచేయ డానికి కాస్త కూడా ఆలోచన చేయడం లేదన్నారు. ఆస్కార్ అవార్డులకు సరిపోయే అద్భుతమైన నటులు వైసీపీలో ఉన్నారు.. వారంరోజుల నుంచి విజయ వాడలో అంబేద్కర్ విగ్రహం గురించి గుండెలు బాదు కుంటున్నారు. విగ్రహం పగలగొట్టారని..అంబేద్కర్ పేరు తీసేశారంటూ చేస్తున్న ఫేక్ ప్రచారాలను మానుకోవాలని హితవుపలికారు. అంబేద్కర్ పేరును రాజకీయానికి వాడుకోవడం సిగ్గుచేటన్నారు. అంబే ద్కర్ విగ్రహానికి వైసీపీ రంగులేసినప్పుడు వైసీపీ నాయకులు ఏమయ్యారు? అమలాపురం, పిఠాపురం, అనంతపురంలలో అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేసినప్పుడు ఏమయ్యారు? అని ప్రశ్నించారు.

### అంబేద్కర్ పేరు తీసేస్తే నోరు మెదిపారా?

అంబేద్కర్‌కు వారసులమైనట్లు మాట్లాడుతున్న వైసీపీ నేతలు దళితులకు సంబంధించిన 27 పథకాలు అడ్డగోలుగా రద్దు చేశారన్నారు. చంద్రబాబు విదేశీ విద్య పథకానికి అంబే ద్కర్ పేరు తీసి జగన్‌రెడ్డి పేరు పెట్టుకుంటే ఒక్క నాయకుడు కూడా నోరు మెదప లేదని మండిపడ్డారు. దళితులకు మాత్రమే చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులు 45 వేల కోట్ల రూపాయ లు అడ్డగోలుగా దారి మళ్లిస్తే నోరు మెదిపారా అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిట్టనిలువునా తగలెట్టి అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే విగ్రహం కింద మధ్యలో బోల్డ్ లెటర్స్‌లో అంబేద్కర్ పేరు పెద్దదిగా ఉండాలి..కానీ అంబేద్కర్ పేరు చివరన చిన్నదిగా పెట్టి జగన్‌రెడ్డి పేరేమో పెద్దదిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. అది నచ్చని అంబేద్కర్ అభిమానులు జగన్ పేరును తీసేశారని, ఆ ఘటనతో పార్టీకి, ప్రభుత్వాని కి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఆ పని చేసిన వారిని మనస్ఫూర్తిగా అభినందించాల్సి ని తెలిపారు. జగన్ అంబేద్కర్ కంటే గొప్పవాడా? వారంరోజుల నుంచి ఒక్కొక్కరు నానా యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. స్మృతివనం నిర్మాణం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి విగ్రహం, మ్యూజియం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తే వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలను కూడా ధ్వంసం చేసి స్మృతివనం ప్రాంతాన్ని పాడుబెట్టారని ధ్వజమెత్తారు. ప్రజలిచ్చిన తీర్పు ను చూసైనా వైసీపీ నాయకులు మారాలని హితవుపలికారు.

### ఐదేళ్లు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేశారు

సామాజిక న్యాయం కోరుకునే పార్టీ టీడీపీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోంది.. జగన్ ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే మీరు చేసిందేంటి? దళితులు, గిరిజను లు, మైనార్టీలను అణగదొక్కి అన్ని వర్గాలను దోచుకున్నారని మండిపడ్డారు. అందుకే ప్రజలు ఓడగొట్టారు.. రాజకీయ జీవితంలో మనగలిగే అర్హత వైసీపీకి లేదన్నారు. గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు ఆరేడు అడుగులు ఉండేవని, ఆయన



విగ్రహాల పక్కన రాజశేఖర్ రెడ్డి పదడుగుల విగ్రహాలు ఏర్పాటు చేశారు.. అంబేద్కర్ కంటే రాజశేఖర్‌రెడ్డి గొప్పవాడిగా ప్రదర్శించే ప్రయత్నం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ రంగులేసి అడుగడుగునా అవమానపరిస్తే ఆ పార్టీలో ఉన్న దళిత నాయకులు ఏ ఒక్కరూ నోరు మెదపలేదన్నారు. చెంపపెట్టులాంటి తీర్పునిస్తే దాని నుంచి జీర్ణించుకోలేకపోతున్నారన్నాని, కుల, వర్గ, విగ్రహ రాజకీయాలు చేసి పబ్బం గడుపుకోవాలని చూడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఇక మీ పప్పులు ఉడకవు...ఇకనైనా మారి ప్రజల్లోకి వెళ్లి తప్పులు సరిదిద్దుకోవాలని హితవు పలికారు. వైసీపీ అంబేద్కర్‌కు చేసిన అవమానాన్ని సరిచేసే పనిలో టీడీపీ ఉందని, అంబేద్క ర్‌కు నిజమైన నివాళులు, గౌరవం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలుంటాయని, స్మృతివనం విషయంలో చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# జగన్‌రెడ్డికి మడుగులొత్తిన అధికారులు మంచోళ్లా?

- కళంకితులపై సొంత మీడియాలో సిగ్గులేని రాతలా?
- సాక్షి పత్రిక, టీవీలలో వచ్చే వార్తలు అబద్దాల పుట్ట
- రోత పత్రిక, రోత చానళ్లు.. జగన్‌రెడ్డి కరపత్రికలు
- రాష్ట్ర ప్రజలు తప్పుడు కథనాలు, రాతలు నమ్మొద్దు
- వీఆర్‌లో పెడితే ఆటవిక దాడా.. సాక్షి చైర్‌పర్సన్ చెప్పాలి?
- మిమ్మల్ని ప్రసన్నం చేసుకుంటేనే పోస్టింగ్ ఇస్తారా?
- నాటి ప్రభుత్వంలో 170 మందిని వీఆర్‌లో ఉంచితే ఈ స్వర్ణజిత్‌సేన్, రామకృష్ణారావు నోరెత్తలేదేం?
- దమ్ముంటే బహిరంగ చర్చకు రండి.. నిరూపిస్తా
- వారిపై చంద్రబాబు, లోకేష్‌లు దృష్టి పెట్టలేదు
- లేకుంటే చాలామంది శ్రీకృష్ణ జన్మస్థానానికే
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శలు

మంగళగిరి(చైతన్యరథం): సాక్షి పత్రిక, టీవీలు ఒక పెద్ద అబద్దాల పుట్టని...అవి చెప్పే, ప్రచురించే వార్తలు అబద్దాలేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాక్షి పత్రిక, టీవీలలో వచ్చే వార్తలను రాష్ట్ర ప్రజలు నమ్మవద్దని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి జగన్ మెప్పుకోసం జుడీషియల్ కస్టడీలో ఉన్న నాటి ఎంపీ రఘురామను దారుణంగా టార్చర్ చేసి ఆయన కాళ్లను చితకొట్టి వీడియోలు తీసి పైశాచిక ఆనందం పొందిన ఐపీఎస్ అధికారిని వీఆర్‌లో పెట్టడం తప్పా? గ్రూప్ 1 పరీక్షలో మెరిట్ ఉద్యోగుల జీవితాలతో ఆడుకున్న దుర్మార్గ ఐపీఎస్‌ను వీఆర్‌లో పెట్టడం తప్పా? మొగుడు పెళ్లాల కేసులో కూడా డబ్బుల కోసం ఎఫ్ఐఆర్ కట్టిన వ్యక్తిని వీఆర్‌లో పెట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మళ్ళీ సిగ్గు లేకుండా "ఐఏ ఎస్, ఐపీఎస్‌ల ఆత్మగౌరవంపై ఆటవిక దాడి" అంటూ జగన్ సొంత కరపత్రికలో తప్పుడు రాతలు రాస్తున్నారు.. అటువంటి అధికారులను వీఆర్‌లో పెట్టడం ఆటవిక దాడా సాక్షి చైర్‌పర్సన్ గారు? అని ప్రశ్నించారు.

### అప్పుడు ఎందుకు మాట్లాడలేదు?

చంద్రబాబు పెద్ద మనసుతో వీఆర్‌లో పెట్టిన అధికారులపై ఉదాసీనతతో ఉన్నారు. జగన్ దుర్మార్గపు దురాగాతాలకు బలైన ఉన్నతాధికారులు ఎందరో ఉన్నారు. 2023 నుంచి ముద్దాడ రవిచంద్రకు ఎన్నికలయ్యే వరకు పోస్టింగ్ ఇవ్వలేదు... అప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదు? ఐఏఎస్‌లు శ్రీనివాస్, నరేష్‌లకు పోస్టింగ్ ఇవ్వకుండా వేధిం చడం అరాచకం కాదా?, ఐఏస్ రామజౌళిని 14 నెలలు వెయిటింగ్‌లో పెట్టి చివరి 7 రోజులు పోస్టింగ్ ఇచ్చి యూపీకి పంపలేదా? ఏ2ను కలిసి ప్రసన్నం చేసుకుంటే తప్ప సతీష్ చంద్ర ఐఏఎస్‌కు పోస్టింగ్‌కు రాలేదు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు మీరు?



జగన్‌కు సన్నిహితుడైన ఓ కాంట్రాక్టర్‌ను ప్రసన్నం చేసుకుంటే తప్ప ఐఏఎస్ సాయి ప్రసాద్‌కు పోస్టింగ్ రాలేదు.. మీరు అప్పుడు నోరెందుకు ఎత్తలేదు సార్? బాలసుబ్రమ ణ్యం ఐపీఎస్, ఏబీ వెంకటేశ్వరరావులకు ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వకుండా వేధించడం అత్యంత దారుణం ఆటవికం కాదా? శ్రీనివాసరాజు, చెరుకూరి శ్రీధర్, సి నాగరాణి, క్రిష్ణకిశోర్, టి.ఎ.త్రిపాఠి, ఘట్టమనేని శ్రీనివాస్, ఎస్.వి.రాజశేఖర్‌బాబు, కోయ ప్రవీణ్, భాస్కర్ భూషణ్, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీనారాయణ ఐఏఎస్, గంటా సుబ్బారావు వంటి అధికారులను ఇబ్బంది పెట్టి అక్రమ కేసులు పెట్టి అక్రమంగా జైలుకు పంపండంపై ఐపీఎస్ స్వర్ణజిత్ సేన్, ఐఏఎస్ రామకృష్ణారావు నోరు అప్పుడు ఎందుకు తెరవలేదు? ఇప్పుడు నిస్సిగ్గుగా జగన్‌ను ఎందుకు వేనకేసుకొస్తున్నారు సార్? అని ప్రశ్నించారు.

### కలంకిత అధికారులను వీఆర్‌లో పెడితే గగ్గోలా?

ఈ వీఆర్‌లో ఉన్న అధికారుల్లో కొందరు బెంగుళూరు ఎందుకు వెళుతున్నారు... బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై వెళ్లడానికి డీజీపీ పర్మిషన్ తీసుకున్నారా? వీఆర్‌లో ఉంటూ వారి ధర్మాన్ని విస్మరించిన వారిపై డీజీపీ చర్యలు తీసుకోవాలి. సీఐడీలో మొగు డూ పెళ్లాల గొడవ రిజిస్టర్ చేస్తారా? ఎక్కడ కాసులు రాలితే అక్కడా రాలిపోతారా? వారిని వీఆర్‌లో పెడితే తప్పా? సాక్షి పత్రికలో జాలిపడినట్లుగా వీఆర్‌లో ఉన్న అధికా రుల ఆత్మగౌరవంపై ఏ దాడి జరగలేదు. వీఆర్‌లో ఉండటానికి ఈ అధికారులు అంద రూ అర్హులేనని స్పష్టం చేశారు. టీడీపీ పార్టీ ఆఫీసును తగలబెడితే యాక్షన్ తీసుకో కుండా చోద్యం చూసిన అధికారులను వీఆర్‌లో పెట్టడం తప్పా? అని ప్రశ్నించారు. గన్నవరంలో పార్టీ ఆఫీసు తగలబెడితే.. మా పార్టీ కార్యకర్తలపై తిరిగి కేసు పెట్టారు... అలాంటి వారిని వీఆర్‌లో పెట్టడం తప్పా? అని ప్రశ్నించారు.

వారిపై దృష్టిపెడితే జైలుకే...

మా అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్‌లు వీఆర్‌లో ఉన్న అధికారులపై దృష్టి పెడితే చాలామంది అధికారులు శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లడం ఖాయమన్నారు. మళ్లీ వీళ్లు నీతిమంతుల్లా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రజలు సాక్షిలో వచ్చే వార్తలను నమ్మకం డి... సాక్షి ఒక అబద్ధాల పుట్ట అని ధ్వజమెత్తారు. 15వ ప్లేస్‌లో ఉన్న వ్యక్తిని డీజీపీని చేస్తే అప్పుడు ఈ పెద్దలు ఎందుకు మాట్లాడలేని మండిపడ్డారు. నాడు జరిగే అక్రమా లను ఖండించని ఈ పెద్దలకు నేడు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడది? కూండింగ్ అంటే తల దువ్వుకోవడం అన్న ఐపీఎస్ అధికారి ఇచ్చే వార్తలు ప్రచురించే పత్రిక ఒక రోత పత్రిక అనడంలో ఏ మాత్రం సందేహం లేదని వ్యాఖ్యానించారు.

## దమ్ముంటే బహిరంగ చర్చకు రండి..

*జగన్ రెడ్డి ప్రజా ఆగ్రహానికి గురై 151 సీట్లలో మధ్యలో 5 ఎగిరిపోయి 11కు పడిపోయాడు. అయినా దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా సాక్షి పేపర్, టీవీలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పుచేసిన అధికారులనే వీఆర్‌లో పెడతారు..అది ప్రభుత్వ పాలనా విధానం. వారి ఉద్యోగ ధర్మాన్ని చట్టబద్ధంగా నిర్వహిస్తారని భావించినప్పుడు.. పై అధికారులు వారిని వీఆర్ నుంచి తీసి రెగ్యులర్ డ్యూటీ ఇస్తారు. చంద్రబాబు కాబట్టి వారిని వీఆర్‌తో వదిలిపెట్టారు..లేదంటే వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని మండిపడ్డారు. వైసీపీ పాలనలో 170 అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలను సంవత్స రాల తరబడి వీఆర్‌లో ఉంచారు..అప్పుడు ఈ స్వర్ణజిత్ సేన్, రామకృష్ణారావులు నోరెత్తలేదేం? మీకు దమ్ముంటే బహిరంగ చర్చకు రండి... వారిని వీఆర్‌లో పెట్టడం సబబనే అని నేను నిరూపిస్తానని సవాల్ చేశారు.*

# అన్నార్తుల ఆకలి తీర్చేదే అన్న క్యాంటీన్

●అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





రాజమహేంద్రవరం (చైతనరథం): అన్నార్తుల ఆకలి తీర్చేదే అన్న క్యాంటీన్ అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో క్వారీ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గర్గ్, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారితో కలిసి క్వారీ సెంటర్ అన్న క్యాంటీన్లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల క్షుద్బాధను తీర్చడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నినాదమని అన్నారు. అందుకే అన్న క్యాంటీన్లను పున ప్రారంభించారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొలిరోజుల్లోనే ఎన్టీఆర్ పేద ప్రజలే నాకు దేవుళ్లు... వారికి ఇంత నైవేద్యం పెట్టడమే నా విధి విధానం" అని తన ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా తెలియజెప్పారని గుర్తు చేశారు. పేదల పెన్నిధి అయిన ఎన్టీఆర్ పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆకలిని తీర్చడానికి ఐదు రూపాయల స్వల్పధరతో భోజనం అందించే 'అన్న క్యాంటీన్ల'ను ఐదేళ్ల తర్వాత పునఃప్రారంభించడం ఆహ్వానించదగినదన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టడమే తన రాజకీయ విధానమని చాటిచెప్పిన చంద్రబాబు నిర్ణయం అందరికీ ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

నందిగామ (చైతనరథం): పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. నందిగామ అన్న క్యాంటీన్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలతో కలిసి మాజీ మంత్రి ఉమ భోజనాన్ని వడ్డించి అనంతరం పేదలతో కలిసి అన్న క్యాంటీన్లో భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, నాణ్యమైన, రుచికరమైన శుభ్రమైన ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ సంకల్పంతో చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. గత తేదేపా ప్రభుత్వ హయాంలో 153 అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా 4 కోట్ల 53 లక్షల మంది ఆకలి తీర్చాయి. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా నందిగామ అన్న క్యాంటీన్‌లకు తాళాలు వేసిందన్నారు. అన్న కాంటీన్లను మూసివేసి మందు షాపులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని అన్నారు. వివిధ పనుల మీద నందిగామకు వచ్చే ప్రజల ఆకలిని ఈ అన్నా క్యాంటీన్ తీరుస్తుందన్నారు. బయట వంద రూపాయలకు దొరికే భోజనం కేవలం ఐదు రూపాయలకే అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.





### పుంగనూరులో..

పుంగనూరు (చైతనరథం): పుంగనూరు పట్టణం మదనపల్లి రోడ్డులో అన్న క్యాంటీన్‌నుపుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పెద్దఎత్తున అన్న క్యాంటీన్‌లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి క్యాంటీన్లు అన్నింటిని ధ్వంసం చేసి పేదల పొట్ట కొట్టారని మండిపడ్డారు. పేద ప్రజల కోసం తిరిగి అన్న క్యాంటీన్‌లను ప్రారంభిస్తామని వాగ్దానం చేసి ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



### చీరాలలో..

చీరాల (చైతనరథం): పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యతో కలసి ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. క్యాంటీన్‌లో ప్రజలతో కలసి ఎంపి, ఎమ్మెల్యేలు అల్పాహారం చేశారు. కూలీలు, కార్మికులు అధికంగా ఉండే చీరాలలో తొలివిడత క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పేదలకు చాలా ప్రయోజనం చేకూరుతుందని ఎంపి అన్నారు. పెళ్లిరోజు, పుట్టినరోజు, ఇతర వేడుకలకు సంబంధించి దాతలు ఎవరైనా సరే అన్నా క్యాంటీన్లో విరాళాలు అందజేయాలని ఎంపి కోరారు. తొలిరోజు చీరాల అన్నా క్యాంటీన్‌కు 5లక్షలు విరాళాలు వచ్చాయని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, కౌన్సిలర్స్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### చీరాలలో అన్నా క్యాంటీన్‌కు భారీగా విరాళాలు

*మొదటిరోజు వచ్చిన విరాళాల మొత్తం రూ **5,28,080/-***

*దాతల వివరాలు*

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య 54 వేలు, గజవల్లి శ్రీనివాసరావు టౌన్ ప్రెసిడెంట్ రూ.1 లక్ష, చప్పిడి పోలయ్య బోయినవారిపాలెం రూ.లక్ష,.ారత్ ఇండస్ట్రీస్ 10,1116/-, అభిరుచి రెస్టారెంట్ 51,116/-, పొత్తూరి సుబ్బయ్య (ఉల్లిపాయల సుబ్బయ్య 18వ వార్డ్ కౌన్సిలర్) 25,116/-, సురగాని లక్ష్మి ఐదో వార్డ్ కౌన్సిలర్ రూ.25 వేలు, ఎంఆర్ఎఫ్ రమేష్ రూ. 25 వేలు, మున్సిపల్ కౌన్సిలర్ చక్రవర్తి 10 వేలు, గ్రంధి ఆదిత్య 10,116/-, బిజెపి చంద్ర 5 వేలు, అప్పల అరుణ రెడ్డి (23వ వార్డు కౌన్సిలర్) 5116/- , సత్యానంద్ 31వ వార్డ్ కౌన్సిలర్ 5 వేలు, పూర్వి శ్రీ డాక్టర్ ఆఫ్ కృష్ణకాంత్ 5 వేలు, యానాదిరావు మూడో వార్డు కౌన్సిలర్ 5 వేలు, రవణమ్మ 1000/-, జి మనోహర్ టిడిపి కార్యకర్త రూ.500 ఇచ్చారు.



## భీమవరంలో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం

భీమవరం (చైతనరథం): భీమవరం పట్టణంలో అన్న క్యాంటీన్లను శుక్రవారం పునఃప్రారంభించారు. భీమవరం పాతబస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం మార్కెట్, జువ్వలపాలెం రోడ్డులోని అన్నా క్యాంటీన్లను భీమవరం శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు, ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ శ్యామల ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలో ఆసుపత్రులు, కాలేజీలకు వివిధ పనులపై వచ్చే పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్స్ చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఐదు రూపాయలకే అల్పాహారం, భోజనాలు అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు అందజేస్తారని ప్రతిఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నెలకొల్పిన అన్న క్యాంటీన్లను జగన్ ప్రభుత్వం మూసివేసి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలలలోపే తిరిగి అన్నా క్యాంటీలను పున ప్రారంభించడం సంతోషకరమన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు ఆకలితో ఉండకూడదని ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి అన్న క్యాంటీన్ను ఆగస్టు 15వ తేదీన ప్రారంభించారని తెలిపారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లు నిరంతరాయంగా కొనసాగడానికి దాతలు ముందుకు వచ్చి పేదల కడుపు నింపాలని పిలుపునిచ్చారు. అనంతరం పేద ప్రజలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడు చనమల్ల చంద్రశేఖర్, భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు ఇందుకూరి రామలింగరాజు, బండి రమేష్, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట (చైతనరథం): జగ్గయ్యపేట పట్టణంలో కమల హోలు సెంటంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్లో వారి చేతులమీదుగా అందరికీ అల్పాహారం వడ్డించి, వారితో కలిసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదలకు కేవలం రూ. 5 కే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఇస్తామని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు అన్న క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు

**◆అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన**

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కలెక్టర్ సృజన**



విజయవాడ (చైతన్యరథం): పేదల ఆకలిని తీర్చే ప్రాంతాలుగా అన్నా క్యాంటీన్లు మారాయని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శుక్రవారం 11వ డివిజన్ పరిధిలోని పటమట రైతుబజార్ దగ్గర ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ సృజన, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్రతో కలిసి ఎమ్మెల్యే రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ అన్న క్యాంటీన్ అంటే పేదల ఆకలిని తీర్చే ప్రాంతమని అన్నారు. రోజులో పూటకు రూ.5తో పేదల కడుపు నింపే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అన్నా క్యాంటీన్లను కొనసాగించాలని వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని అసెంబ్లీలో నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో విజ్ఞప్తి చేశారని అన్నారు. అయినా జగన్మోహన్‌రెడ్డి మనస్సు మారలేదన్నారు. అన్నా క్యాంటీన్లను జగన్మోహన్‌రెడ్డి కొనసాగించలేపోవడంతో కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో అన్నా క్యాంటీన్లను నిర్వహించారని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో అన్నా క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణకు విరాళాలు కూడా సేకరిస్తున్నామని, దాతలు ఎవరైనా చెక్కుల ద్వారా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు విరాళాలు ఇచ్చి సహకరించవచ్చునని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం వంద అన్నా క్యాంటీన్ల ప్రారంభించారని, త్వరలో రాష్ట్రంలో మరో 103 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తారని చెప్పారు.

జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే టిఫిన్, భోజనం అందచేస్తారని చెప్పారు. ఏ రోజు ఏ మెను ప్రకారం ఎంత పరిమాణంతో ఆహారపదార్థాలను పెట్టాలనే విషయాన్ని కూడా స్పష్టంగా మెనులో పేర్కొన్నారని చెప్పారు. అధికారులు కూడా నిత్యం ఈ క్యాంటీన్లను పర్యవేక్షిస్తారని చెప్పారు.

మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లను నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణలో అందిస్తారని చెప్పారు. స్వచ్ఛమైన తాగునీటిని కూడా అందిస్తారన్నారు. వచ్చిన వారందరికి అన్న క్యాంటీన్లను ద్వారా ఆహారపదార్థాలను అందిస్తారని చెప్పారు.

**అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.50 వేలు విరాళం**

పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె రమేష్ రూ.50 వేల చెక్కు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ మహేష్, డివిజన్ అధ్యక్షులు కోనేరు రాజేష్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, బంగారు మురళీ, పాశం శివరామకృష్ణ, కాటూరి సుబ్రమణ్యం, జాస్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**నరసరావుపేటలో అన్న క్యాంటీన్లను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ**

నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట స్టేడియం, పల్నాడు బస్‌స్టాండ్, మార్కెట్ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్లు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అన్నా క్యాంటీన్ల ఏర్పాట్లు , నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసివేశారని అన్నారు. దాతలు ముందుకొచ్చి నిర్వహిస్తుంటే కూడా అడ్డుకున్నారని విమర్శించారు. టీడీపీ అధికారం చేపట్టిన తర్వాత పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీలను మళ్లీ ప్రారంభించుకున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

**గుంటూరు పశ్చిమలో అన్నా క్యాంటీన్లను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): అన్ని సేవలకన్నా పేదవారికి ఆహారం అందించటం మిన్న అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గంలో పలుచోట్ల అన్నా క్యాంటీన్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. తొలుత పల్నాడు బస్ స్టాండ్ సెంటర్‌లోని అన్నా క్యాంటిన్‌ను గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చుట్టుగుంట రైతు బజార్ వద్ద, మిర్చి యార్డ్ వద్ద అన్నా క్యాంటిన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రజలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, చంద్రబాబు ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. రోజు వారి కూలి పనులు చేసే భవన నిర్మాణ కార్మికులు మొదలుకొని వివిధ వర్గాల ప్రజలకు పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం 5 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కక్షతో పేదవాడి నోటి వద్ద కూడుని తొలగించిందని మండిపడ్డారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నా కూడా వెనుకడుగు వెయ్యకుండా చంద్రబాబు సాహసోపేతంగా పాలన చేస్తున్నారని గళ్ళా మాధవి



కొనియాడారు. చాలామంది దాతలు అన్నా క్యాంటీన్లకు సహాయం అందించడానికి ముందుకు వస్తున్నారని గళ్ళా మాధవి తెలిపారు.

అన్నా క్యాంటిన్‌కు టొబాకో బోర్డు విశ్రాంత ఉద్యోగి రావెళ్ల లక్ష్మయ్య రూ 11,111/- ల విరాళాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి అందజేశారు. ఈ సందర్భంగా పేదల కడుపును నింపే అన్నా క్యాంటీన్ల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికసహాయాన్ని అందించిన రావెళ్ల లక్ష్మయ్యను ఎమ్మెల్యే మాధవి అభినందించారు.

**పిఠాపురంలో..**

పిఠాపురం (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు తెరిచి, ప్రతి పేదవాడికి భోజనం పెట్టడంతో చాలా సంతోషకరంగా ఉందని ఎంఎల్‌సి హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమం ఎంఎల్‌సి హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వర్మ, బీజేపీ ఇంచార్జి కృష్ణరాజు , జేఎస్‌పీ ఇంచార్జి మారెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, జేఎస్‌పీ నాయకులు కలిసి ప్రారంభించారు. నేటి నుండి పిఠాపురం నియోజకవర్గం ప్రతీ పేదవాడి కళ్ళలో ఆనందం చూస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడు హయాంలో మొట్టమొదటిసారిగా అన్నా క్యాంటీన్ పిఠాపురం టౌన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో పాటుగా గొల్లప్రోలు టౌన్, ఉప్పాడలో అన్నా క్యాంటీన్ మంజూరు చేసి స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో నేను గత 4ఏళ్ళు నుండి వర్మా కావ్య ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించామన్నారు. మత్స్యకారుల కోసం ఉప్పాడలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్ మంజూరు చేసి స్థలం సేకరణ జరిగింది. ఇక్కడ అన్నా క్యాంటీన్ అవసరం ఉందని చంద్రబాబు నాయుడి, పవన్ కళ్యాణ్‌కు తెలియపరిచామన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**◆ ఎంపి కేశినేని శివనాథ్**

**◆ గాంధీ మున్సిపల్ హైస్కూల్ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభం**

విజయవాడ : పేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల ను జగన్ సర్కార్ నిలిపివేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందరోజుల్లోపే అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించి మాట నిలబెట్టుకున్నాడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని గాంధీ మున్సిపల్ హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే సుజనా చౌదరి, కలెక్టర్ డాక్టర్ సృజన, మున్సిపల్ కమిషనర్ జ్ఞానచంద్ర కలిసి ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 100 క్యాంటీన్లకు పైగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అన్న క్యాంటీన్లను మూసివేస్తే మొబైల్ అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేదవారి ఆకలి తీర్చామన్నారు. పేదల కడుపు



నింపే ఈ అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ హరే రామ మూమెంట్స్, అక్షయ పాత్ర చారిటబుల్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించటం సంతోషకరమైన విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషన్ జనరల్ మహేష్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, నాయకులు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్ బేగ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు కొణిజేటి రమేష్, పీతా బుజ్జి, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలోని అన్న క్యాంటీన్ల నిర్వహణ భారం ప్రభుత్వంపై పడనివ్వం

- ◆ నందిగామలో అన్న క్యాంటీన్ పునఃప్రారంభోత్సవం
- ◆ ప్రజల ఆకలి తీర్చటమే ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం
- ◆ ఎంపి కేశినేని శివనాథ్



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని అన్న క్యాంటీన్ల నిర్వహణ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వంపై పడకుండా దాతల సాయంతో ముందుకు తీసుకువెళతామని, ఇందుకోసం టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండవ అన్న క్యాంటీన్‌ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం నందిగామలో ప్రారంభించారు. నందిగామ పట్టణంలోని రైతు బజాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేద ప్రజలకు అల్పాహారం అందజేశారు. పార్టీ నాయకులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వందరోజుల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని మాట ఇచ్చి, 60 రోజుల్లోనే ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో తొలి అన్న క్యాంటీన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తే, రాష్ట్రంలో రెండవ అన్న క్యాంటీన్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో తాను ప్రారంభించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. 2014 నుంచి 2019 వరకు పేదవాడి ఆకలి తీర్చటం కోసం అన్న క్యాంటీన్ ప్రారంభిస్తే.. గత ప్రభుత్వం కక్షపూరిత ఆలోచనతో వాటిని మూసి వేసిందన్నారు. జగన్ సర్కార్ పేద ప్రజలను ఆకలితో మాడ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు బడుగు, బలహీన వర్గాల ప్రజలంటే కోపమన్నారు. గత ఐదేళ్లుగా రూ.5లకే భోజనం లభించే అన్న క్యాంటీన్లు లేక బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని, ఇకపై వారు భోజనం కోసం అవస్థలు పడాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన సమయానికి కంటే ముందే అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించటంతో ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని, రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నందిగామ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏల్చూరి రాము, కంచికచర్ల మండల పార్టీ ప్రెసిడెంట్ కోగంటి బాబు, టిడిపి టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, నందిగామ మండల పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరాస్వామి, చందర్లపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ మేకల సుధాకర్, వీరులపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ కొండ్రుకుంట శ్రీనివాసరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, జనసేన సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి, బిజెపి నాయకులు తుర్లికొండ సీతారామయ్య, పట్టణ పార్టీ కౌన్సిలర్లతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.



**మాచర్లలో..**

మాచర్ల (చైతన్యరథం): పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్‌కొచ్చిన అన్నార్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తాను చేసిన అక్రమాల గురించి మాట్లాడకుండా దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా, ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఇదేనా నీవు ప్రజలకు చేసే మంచి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పట్టణ మున్సిపల్ చైర్మన్ వెంకట దాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కజ్జం సైదయ్య, యనమల కేశవరెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత

- ●ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ●యాంటీ లార్వా ఆపరేషన్ పనులు పరిశీలన

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో దోమల నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మలేరియా కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సెంట్రల్ నియోజవర్గం అయోధ్యనగర్ లోని బుడమేర వంతెన దగ్గర వి.ఎం.సి నిర్వహిస్తున్న యాంటీ లార్వా ఆపరేషన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పరిశీలించారు.



ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మురుగు కాల్వల్లో దోమలు పెట్టే లార్వాను డ్రోన్స్ సహాయంతో గుర్తించి వాటిని నివారించేందుకు డ్రోన్స్ ద్వారానే కెమికల్స్ స్ప్రేయింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. . దోమల కారణంగా మలేరియాతో పాటు వైరల్ జ్వరాలు విజృంభించకుండా రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలల నుంచి రాష్ట్రంలో దోమల నివారణ చర్యలు చేపట్టిందన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రత్నావళి, బయాలజిస్ట్ సూర్య, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్ లతో పాటు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలుసుపాడు కాలువలో తూటికాడ తొలగించాలి

- ◆ సకాలంలో రైతులకు సాగునీరందించాలి
- ◆ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలం, బలుసుపాడు గ్రామంలో పంట పొలాలకు నీరు అందక తమ సమస్యలను రైతులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన తాతయ్య గ్రామ రైతులు, నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కాలువ పూడిక తీయించారు కానీ మెయిన్ కెనాల్ నుంచి నీరు రావడం లేదు. మెయిన్ కెనాల్‌లో తూటికాడ, రిబ్బన్ నాచు, జున్నుగడ్డి బాగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. నీటి ప్రవాహం తగ్గడం వలన రైతుల పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా కాలువలో జంగిల్ , తూటి కాడ, రెబ్బీన్ నాచ, జున్నుగడ్డి తొలగించి సకాలంలో రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కానూరి కిషోర్, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉద్యమ సూరీడు గౌతు లచ్చన్న

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్ర శేషు**

విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉద్యమ సూరీడు గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్ర శేషు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆంధ్రా యూనివర్సిటీలో బిసి నేత పితాని ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



ముందుగా లచ్చన్న విగ్రహానికి దాసరి శ్యామ్ చంద్ర శేషు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శేషు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, రైతు నాయకునిగా, బలహీన వర్గాలు తరపున పోరాడిన సామాజిక ఉద్యమనేతగా, రాజకీయ యోధునిగా కార్మిక నేతగా అనేక రంగాల్లో అద్భుతమైన ఉద్యమాన్ని నడిపించారని అన్నారు. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన బలహీన వర్గాల ఆశాజ్యోతి లచ్చన్న అని అన్నారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంతో మాట్లాడతామని అన్నారు. ఆయన చరిత్ర నేటి యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయుసి నేత పీతల అమరేంద్ర, నూకిశెట్టి, సూర్యారావు, సత్యనారాయణ, అంబెద్కర్, కేసాని వెంకటేశ్వరరావు, రేఖల కృష్ణ గౌడ్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మనెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి అక్రమాలపై చర్యలు చేపట్టాలి

**ఎస్పీకి ఎమ్మెల్యే వనమాడి వినతి**

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని అనుచరులు ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలకు దిగారని వారిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు వినతిపత్రం అందించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విక్రమ్ పాటిల్‌కు వినతి పత్రం అందించి గడచిన ఐదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అతని అనుచరులు చేసిన అకృత్యాలు దౌర్జన్యాలపై తెలియజేశారు. అనంతరం వనమాడి జిల్లా ఎస్పీ



కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. వనమాడి మాట్లాడుతూ 2020 జనవరిలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి బాలాజీ చెరువు సెంటర్లో జరిగిన ఒక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్‌పై పరుష జాలంతో వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై తాము అప్పుడు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే 2021 అక్టోబర్లో జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా ద్వారంపూడి మనుషులు, రౌడీషీటర్లు, వాళ్ళ అనుచరులు గుంపులుగా వచ్చి తమ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభితో పాటు పలువురు నాయకులపై దాడి చేసి విధ్వంసం చేయించారన్నారు. చర్యలు తీసుకోవాలని అప్పుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అలాగే 2019 నవంబర్లో సంజయ్ నగర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన మూడు ఇల్లులను ద్వారంపూడి మనుషులు సుమారు పదిమంది వచ్చి జెసిబితో కూల్చి ధ్వంసం చేశారన్నారు. వారిని అరెస్ట్ చేయాలని పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు ఒమ్మి బాలాజీ, బోళ్ళ కృష్ణమోహన్, తుమ్మల రమేష్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# నిష్పక్షపాతంగా విజిలెన్స్ విచారణ జరగాలి

- అక్రమాల నుంచి ప్రకాష్‌రెడ్డి తప్పించుకోలేరు
- రాక్రీట్ సంస్థ కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడింది
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం (చైతనరథం): రాక్రీట్ సంస్థ ద్వారా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేసిన అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైరీ నిష్పక్షపాతంగా విచారణ జరగాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో ప్రకాష్‌రెడ్డి 200 కోట్ల రూపాయల మేర అక్రమాలు చేశారన్నారు. రాక్రీట్ సంస్థ ద్వారా 50వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇసుక, సిమెంట్, ఐరన్ ఇతర వాటిల్లో భారీగా దోచేశారన్నారు. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా వైఎస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయన్నారు. గతంలోనే 13వేల ఇళ్ల నిర్మాణాలు రాక్రీట్ సంస్థకు రద్దు చేశారన్నారు. ఇళ్లు నిర్మించకుండానే చాలా వరకు బిల్లులు చెల్లించారన్నారు. ఒక్కో ఇల్లు బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మించాక.. మొదటి విడతగా రూ.60 వేలు చెల్లించాలని.. కానీ ఆయా జిల్లాల్లో రాక్రీట్ సంస్థకు మాత్రం అధికారులు ప్రత్యేకంగా పరిగణించి.. ఇళ్లు పూర్తయినట్టు కాగితాల్లో చూపించి బిల్లులు చేసుకున్నారన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్ పేరుతో పెద్దఎత్తున నిధులు దోపిడీ జరిగిందన్నారు. కొన్నిచోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేశారని.. అలాగే ఒకే పేరుతో పదుల సంఖ్యలు ఇళ్లు తీసుకున్నారన్నారు. దీనిపై తాము ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథికి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేశామన్నారు. అందుకే ప్రస్తుతం విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు సునీత తెలిపారు. విజిలెన్స్ అధికారులు రాప్తాడు నియోజకవర్గంలో విచారణ చేపట్టారని.. ఇది నిష్పక్షపాతంగా జరగాలని సునీత విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రకాష్ రెడ్డి అక్రమాల మీద హౌసింగ్ అధికారులు ఒక నివేదిక సిద్ధం చేశారని.. దానిని బయటకు రాకుండా అధికారం అండతో తొక్కి పెట్టారన్నారు. ఆ నివేదికను కూడా తీసుకుంటే రాక్రీట్ అక్రమాలు బయటకొస్తాయని సునీత అన్నారు. లబ్ధిదారుల జాబితా తీసుకుని వారికి ఇళ్లు దక్కాయా లేదా అన్నది కూడా పరిశీలించాలన్నారు. ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుందని.. పేదలు ఎన్నో కలలు కంటే.. వాటిని కల్లగానే మార్చారన్నారు. ప్రజా సొమ్మును దోచుకున్న ప్రకాష్ రెడ్డి నుంచి ఆ సొమ్ము రికవరీ చేయాలన్నారు. విజిలెన్స్ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా విచారణ చేయాలని సునీత అన్నారు.

# గొప్ప నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న

- గొప్ప నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళి



విజయవాడ రూరల్ (చైతనరథం): స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన గొప్ప నేత సర్దార్ గౌతు లచ్చన్న అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి లచ్చన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉమా మాట్లాడుతూ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశంలో వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో ఎన్నో ఉద్యమాలు నడిపిన మహెూన్నత నేత లచ్చన్న అన్నారు. గౌతు లచ్చన్న కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే ఆయనకు సర్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటమని, ఆయన జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో తనదైన పాత్ర పోషించి సర్దార్‌గా పేరుగాంచిన గౌతు లచ్చన్న తదనంతర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేశారన్నారు. తన రాజకీయ గురువు ఎన్‌జి రంగా కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం నిరంతరాయంగా శ్రమించారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన భాగస్వాములై నాయకత్వం వహించారని అన్నారు. ఉద్యమాలకు ఉత్తరాంధ్రలో ఉదయించే సూర్యుడని, బడుగు బలహీన, హరిజన, గిరిజన కుటుంబాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు రైతు గిట్టుబాటు ధరల కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. శ్రీకాకుళం ప్రాంతంలో కులం, మతం అని కాకుండా అన్ని వర్గాల ప్రజలు లచ్చన్న కుటుంబ సభ్యులను ఆదరిస్తున్నారని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఈ నాయకులను ఆప్యాయంగా పిలిచే విధంగా పేరు తెచ్చుకున్న మహనీయులు అన్నారు. ఆ మహనీయులను తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

# వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీల అణచివేత

**టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్**

అమరావతి (చైతనరథం): గత వైసీపీ పాలనలో దళిత, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఇష్టారాజ్యంగా సాగాయని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ఐదేళ్ల పాలనలో వారి మాన, ప్రాణాలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ పాలనలో దేశమే నివ్వెరపోయేలా దళితులు, గిరిజనులపై దాడులు జరిగాయన్నారు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు ఏకంగా దళితున్ని చంపి డోర్ డెలివరీ చేసినా జగన్ తన పక్కన పెట్టుకుని ఆదరించారని అన్నారు. అధికార పార్టీ ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి ఏకంగా పోలీస్ స్టేషన్లోనే శిరోముండనం చేసినా జగన్ రెడ్డి స్పందించనే లేదన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహెూన్నత నేత గౌతు లచ్చన

**కొనియాడిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు (చైతనరథం): దేశ స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి స్వాతంత్రం వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కొనియాడారు. శుక్రవారం సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్లో గల గౌతు లచ్చన్న విగ్రహానికి గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, పశ్చిమ శాసనసభ్యురాలు గల్లా మాధవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ దేశంలో సర్దార్ అనే బిరుదు కేవలం ఇద్దరికే ఉందని ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా రెండు మన శ్రీకాకుళం జిల్లాకు చెందిన గౌతు లచ్చన్న కావడం గర్వకారణం అన్నారు. గౌతులచ్చన్న ఏ కులానికి, ఏ రాజకీయ పార్టీకి ఏ వర్గానికి నాయకుడు కారని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశం కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం నాడు చేసిన పోరాటాలు చరిత్రాత్మకం అని, వారు కోరుకున్న విధంగానే నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన ఉందన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బడుగు బలహీన వర్గాలకు దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచి ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం మంత్రిగా పనిచేస్తూ మద్యపానం నిషేధం చేయాలని తన పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టి బలహీన వర్గాల ప్రజలు మందుకు బానిస కాకూడదని నైతిక విలువలు కలిగిన రాజకీయ నాయకుడుగా గౌతు లచ్చన్న నిలబడ్డారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అణగారిన వర్గాల పట్ల నిరంతరం పోరాడిన గౌతు లచ్చన్నను ప్రతి ఒక్క రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు సమత రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేసేన శంకర్రావు, విప్ప క్రాంతి కుమార్, రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు రాంగోపాల్ గౌడ్, నరసింహారావు, రావులమని, శ్రీనివాస్ కుమార్, శేషు, వేములకొండ శ్రీనివాస్, గాలి సతీష్, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించడం శభపరిణామం

- చంద్రన్నకు ప్రజలు జై జైజైలు పలుకుతున్నారు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

విజయవాడ (చైతనరథం): రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా 100 అన్న క్యాంటీన్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. విజయవాడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పేదల కోసమే ఎప్పుడూ ఆలోచిస్తారని ఆయన తెలిపారు. ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా గుడివాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నా క్యాంటీన్ ప్రారంభించడం, శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పేదవాళ్ల కోసం ప్రారంభించి ఐదు రూపాయలకు భోజనం, టిఫిన్ అందించిన చరిత్ర చంద్రబాబుకు దక్కిందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వటంతోనే 10 కోట్ల రూపాయలతో చంద్రబాబు నిర్మించిన ప్రజావేదికను దుర్మార్గంగా కూల్చివేయటం, పేదల కోసం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను శాశ్వతంగా మూసివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్‌పై విమర్శల వర్షం కురిసిందన్నారు. ఈ అన్నా క్యాంటీన్లకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి కోటి రూపాయలు విరాళాన్ని నారా భువనేశ్వరి ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తొలిసారి అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్న క్యాంటీన్‌లు మూసివేయడం పేదల కడుపు కొట్టినట్టు కాదా అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం పట్ల రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు , భువనేశ్వర్లకు జై జైలు పలుకుతున్నారని తెలిపారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని జోగి రమేష్ కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలు పుట్టలో నుంచి పాములు బయటకు వచ్చినట్టు ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయని ఆయన తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలబడతామని 2019 కి ముందు ఊరంతా తిరిగి ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ , వైసీపీ నేతలు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ భూములను స్వాహా చేశారని ఆయన విమర్శించారు.

